
ఆంధ్రజ్యోతి

ANDHRAJYOTHY

సంగారెడ్డి 5 మెదక్ జిల్లాల వార్తలు

గురువారం 7 నవంబరు 2024



రూ.60 లక్షల వార్షిక వేతనంతో గీతం విద్యార్థికి ఉద్యోగం

- కొనసాగుతున్న ప్రాంగణ నియామకాలు
- మరొకరికి రూ.51 లక్షల వార్షిక వేతనం.. 7

అందరి పిల్లలానే చదువుకుంటూ.. ఆడుకుంటూ ఆనందంగా సాగాల్సిన ఆ చిన్నారుల బాల్యంపై విధి కన్నెర్ర చేసింది.. తల్లి బలవన్మరణానికి పాల్పడడంతో చిన్నవయసులోనే వారు అమ్మ ప్రేమకు దూరమయ్యారు.. ఇటీవల అనారోగ్యం బారిన పడి సరైన వైద్యం అందక తండ్రి కూడా చనిపోయాడు.. తాతయ్య, నానమ్మ ఉన్నా కూడా వారు వృద్ధులు కావడంతో చిన్నారుల ఆలనా పాలనా చూసుకోవడం కష్టంగా మారింది. బంధువులు కూడా ఆ పిల్లలను చేరదీయలేదు. ఇంట్లో కనీస నిత్యావసరాలు లేక, ఎవరినీ సాయం అడగలేక ఇబ్బందులు పడుతున్నారు.. అందమైన జ్ఞాపకాలతో నిండాల్సిన వారి బాల్యం కాస్తా భారంగా మారి కష్టాల కడలిలో కొట్టుమిట్టాడుతున్నారు.

చిన్నారులకు ఎంత కష్టమొచ్చింది

- మూడేళ్ల క్రితం తల్లి బలవన్మరణం..
- ఇటీవల అనారోగ్యంతో తండ్రి..
- వృద్ధాప్యంలో తాతయ్య, నానమ్మ
- అనాథలుగా మారిన ముగ్గురు పిల్లలు
- ఇంట్లో కనీస నిత్యావసర సరుకులు లేక అవస్థలు

మర్కుక్, నవంబరు 6 (ఆంధ్రజ్యోతి): మర్కుక్ మండలం పాములపర్తి గ్రామపంచాయతీ పరిధిలోని (పాములపర్తిబండకు చెందిన) పెద్దబోయిన కరుణాకర్, బుజ్జి దంపతులు. వీరు కూలీ పనులు చేసుకుంటూ జీవనం సాగించేవారు. వీరికి ముగ్గురు సంతానం. పెద్దకొడుకు అభిలాష్ ఇంటర్మీడియట్, రెండో కుమారుడు అజయ్ పాములపర్తిలోని జడ్పీహెచ్ఎస్‌లో పదోతరగతి, కూతురు లక్ష్మి ఏడవ తరగతి చదువుతున్నారు. మూడేళ్ల క్రితం కుటుంబ కలహాలతో బుజ్జి పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకుంది. అప్పటి నుంచి చిన్నారుల ఆలనాపాలనా తండ్రే చూసుకుంటున్నాడు. కొంతకాలం క్రితం కరుణాకర్ తీవ్ర అనారోగ్యానికి గురయ్యాడు. ప్రభుత్వాసుపత్రిలో వైద్యం చేయించుకున్నా ఆరోగ్యం కుదుటపడలేదు. మెరుగైన వైద్యం అందక పదిరోజుల క్రితం చనిపోయాడు. తాతయ్య మల్లయ్య, నానమ్మ సత్తమ్మ ఉన్నా కూడా వృద్ధులు కావడంతో వారి సొంత పనులు చేసుకోవడమే గగనం. బంధువులు కూడా ఆ చిన్నారులను చేరదీయకపోవడంతో తల్లిదండ్రులను కోల్పోయిన ఆ ముగ్గురు అనాథలయ్యారు. కరుణాకర్ చనిపోయి కనీసం దశదినకర్మ కూడా కాలేదు. పోని ఊర్లో ఎవరినైనా సహాయం అడుగుదామనుకున్నా కూడా పాములపర్తిబండను కావేరి యూనివర్సిటీ యాజమాన్యం తీసుకుని అక్కడ యూనివర్సిటీని నిర్మిస్తున్నది. ఆ గ్రామంలోని 34 కుటుంబాల నిర్వాసితులకు పాములపర్తి పొలిమేరలో డబుల్ బెడ్‌రూం ఇళ్లను కట్టించి ఇచ్చారు. నిర్వాసిత కుటుంబాలే సొంత ఇంటిని కోల్పోయిన బాధలో ఉన్నారు. ఇంట్లో కనీస నిత్యావసర సరుకులు లేక ఆ పిల్లలు పడుతున్న బాధ మాటల్లో చెప్పలేనిది. తమ్ముడు, చెల్లి పాఠశాలకు దాదాపు నాలుగుకిలోమీటర్ల మేర నడిచి వెళ్లి రావడం ఇబ్బందిగా ఉందని, కనీసం వారికి సరైన ఆహారం పెట్టడం కూడా కష్టం ఉందని అభిలాష్ వాపోయాడు. ఎవరైన చేయూతనందించాలనుకుంటే తన అకౌంట్ నంబర్ 73217480705, ఐఎఫ్ఎస్‌సీ కోడ్: ఏపీజీవీ0008149కు ఆర్థిక సాయం అందించాలని, అలాగే 7207141071 నంబర్‌ను సంప్రదించాలని అభిలాష్ అభ్యర్థించాడు.



చనిపోయిన తల్లి ఫొటోను చూపిస్తూ దీనంగా పిల్లలు, పక్కన వారి నానమ్మ, తాతయ్య

తమ్ముడిని, చెల్లిని చదివిస్తా

ఇంట్లో కనీసం సరుకులు కూడా లేవు. అమ్మానాన్న చనిపోవడంతో కుటుంబ భారమంతా నాపైనే పడింది. నా చదువు ఆపేసి పనిచేసుకుంటూ తమ్ముణ్ని, చెల్లిని చదివిస్తా.

- అభిలాష్, పెద్దకొడుకు

ఏదైనా పనిచేసుకుని బతుకుతాం

పదోతరగతి వరకు చదువుకుని ఆతర్వాత ఏదైనా పనిచేసుకుని బతుకుతాం. ఆర్థికంగా ఎవరైనా మమ్మల్ని ఆదుకోవాలి.

- అజయ్, రెండో కొడుకు

చదువుకోవాలని ఉంది

బాగా చదివి డాక్టర్ కావాలనుకున్నా కానీ అమ్మానాన్న చనిపోవడంతో అనాథలుగా మిగిలిపోయాం. చదువుకోవాలని ఆశగా ఉంది.

-లక్ష్మి, కూతురు

కులగణన దేశానికే ఆదర్శం



సంగారెడ్డి విద్యానగర్‌లో ఇంటికి స్టిక్కర్ అంటిస్తున్న మంత్రులు దామోదర్, కొండా సురేఖ, పక్కన టీజీఐఐసీ చైర్‌పర్సన్ నిర్మలాజగ్గారెడ్డి, కలెక్టర్ క్రాంతి

- అధికారులకు సరైన సమాచారమిచ్చి సహకరించండి
- రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ
- బీసీలు ఎదిగేందుకే సమగ్ర కుటుంబ సర్వే : మంత్రి కొండా సురేఖ

సంగారెడ్డి రూరల్/పటాన్‌చెరు/జోగిపేట, నవంబరు 6(ఆంధ్రజ్యోతి): రాష్ట్రంలో ప్రారంభించిన కులగణన దేశానికే ఆదర్శంగా నిలుస్తుందని రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ అన్నారు. బుధవారం సంగారెడ్డి పట్టణంలోని విద్యానగర్‌లో మంత్రి కొండా సురేఖతో కలిసి, జోగిపేట పట్టణంలో మంత్రి దామోదర్ సమగ్ర కుటుంబ సర్వేను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలో బ్రిటీష్ ప్రభుత్వం కులగణన చేపట్టిందని, స్వాంతంత్ర్యం వచ్చిన తర్వాత మొదటిసారి తెలంగాణ రాష్ట్రంలోనే కులగణన చేపడతున్నామని తెలిపారు. రాష్ట్రంలోని ప్రతీ పౌరుడు సామాజికంగా, ఆర్థికంగా, కులంపరంగా, రాజకీయంగా, విద్య, వైద్యం లాంటి 55 అంశాల్లో ఏస్థాయిలో ఉన్నారో తెలుసుకునేందుకే ఈ సర్వేను నిర్వహిస్తున్నామన్నారు. కుటుంబ సర్వేలో పాల్గొని, అధికారులకు సరైన సమాచారాన్ని ఇచ్చి, అభివృద్ధికి సహకరించాలని ఆయన కోరారు. పటాన్‌చెరు మండలం చిట్కుల్ గ్రామంలో సర్వేను ప్రారంభించిన సందర్భంగా రాష్ట్ర అటవీ, దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ మాట్లాడుతూ స్వాతంత్రం వచ్చిన తర్వాత కులగనణ చేపట్టిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానికే దక్కుతుందన్నారు. జోడో యాత్ర సందర్భంగా రాహుల్‌గాంధీ ఇచ్చిన మాటకు కట్టుబడి కులగణనను నిర్వహిస్తున్నామని అన్నారు. బీసీలు సామాజిక, ఆర్థిక, విద్యా, ఉపాధి, రాజకీయ రంగాల్లో ఎదిగేందుకే సమగ్ర కుటుంబ సర్వే చేపడుతున్నాన్నారు. ఈ కార్యక్రమంలో కలెక్టర్ క్రాంతి, టీజీఐఐసీ చైర్‌పర్సన్ నిర్మలాజగ్గారెడ్డి, కాంగ్రెస్ నేత నీలం మధుముదిరాజ్, నియోజకర్గం నలుమూలల నుంచి వచ్చిన కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

గ్రంథాలయాల అభివృద్ధికి పెద్దపీట : మంత్రి దామోదర్

సంగారెడ్డి రూరల్, నవంబరు 6 (ఆంధ్రజ్యోతి) : గ్రంథాలయాల అభివృద్ధికి పెద్ద పీట వేస్తామని మంత్రి దామోదర్ రాజనర్సింహ అన్నారు. సంగారెడ్డి మండలం పోతిరెడ్డిపల్లి చౌరస్తాలోని ఓ ఫంక్షన్ హాల్‌లో నిర్వహించిన జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అంజయ్య ప్రమాణస్వీకార కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. గ్రంథాలయాలకు ప్రతీరోజు కొంత సమయం కేటాయించి పుస్తకపఠనం చేయాలని సూచించారు. చైర్మన్ అంజయ్య మాట్లాడుతూ జిల్లాలోని అన్ని గ్రంథాలయాలను పునరుద్ధరించేందుకు చర్యలు చేపడతానన్నారు.



చిట్కుల్ గ్రామంలో సర్వే ఫాం అందజేస్తున్న మంత్రి కొండా సురేఖ, కాంగ్రెస్ నేత నీలం మధు

కులవృత్తుల అభ్యున్నతికి చిత్తశుద్ధితో పనిచేస్తాం

సంగారెడ్డి రూరల్, నవంబరు 6 (ఆంధ్రజ్యోతి) : కులవృత్తుల ఆర్థిక అభ్యున్నతికి ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తోందని మంత్రులు దామోదర్ రాజనర్సింహ, కొండా సురేఖ తెలిపారు. గీత కార్మికులకు బుధవారం కాటమయ్య కిట్లను పంపిణీ చేశారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాటమయ్య కిట్లు గీత కార్మికులకు ఆత్మస్థైర్యాన్ని ఇస్తాయని, ప్రమాదవేళ కాపాడతాయని తెలిపారు. చెట్లపైకి ఎక్కిన సమయంలో ప్రమాదాల బారిన పడి ఇప్పటివరకు సుమారు 750 మంది గీత కార్మికులు మృత్యువాత పడ్డారని, ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా కార్మికులకు కాటమయ్య కిట్లు పంపిణీ చేస్తున్నట్టు మంత్రులు పేర్కొన్నారు. మంత్రుల పర్యటనలో భాగంగా సంగారెడ్డిలోని ప్రభుత్వ మెడికల్ కళాశాల బస్సుని ప్రారంభించారు. సంగారెడ్డి కలెక్టరేట్‌లో బుధవారం బస్సుకి టెంకాయలు కొట్టి జెండాను ఊపారు. జిల్లా స్థాయి బాల వైజ్ఞానిక, జిల్లా స్థాయి ఇన్‌స్పైర్ ప్రదర్శనకు సంబంధించిన వాల్‌పోస్టర్‌ను డీఈవో వెంకటేశ్వర్లు, డీసీఈబీ సెక్రటరీ లింబాజీ, జిల్లా సైన్స్ అధికారి సిద్దారెడ్డితో కలిసి మంత్రులు ఆవిష్కరించారు. ఈ కార్యక్రమాల్లో టీజీఐఐసీ చైర్ పర్సన్ నిర్మలా జగ్గారెడ్డి, సెట్విన్ చైర్మన్ గిరిధర్‌రెడ్డి, గ్రంథాలయ సంస్థ రాష్ట్ర చైర్మన్ రియాజ్, కలెక్టర్ క్రాంతి, అదనపు కలెక్టర్ చంద్రశేఖర్ పాల్గొన్నారు.

విచ్చలవిడిగా వెంచర్లు

నిబంధనలు గాలికి.. యథేచ్ఛగా ప్లాట్ల విక్రయం

గ్రామాలకు విస్తరించిన దందా

అసైన్డ్ భూములనూ వదలని రియల్ సంస్థలు

ఝరాసంగం, నవంబరు 6(ఆంధ్రజ్యోతి): గుట్టలను, వ్యవసాయ భూములను చదును చేసి నివాసానికి అనుకూలంగా లేని ప్రాంతాల్లోనూ విచ్చలవిడిగా వెంచర్లను ఏర్పాటు చేస్తున్నారు. గ్రామాల్లోనూ లేఅవుట్లను వేసి దర్జాగా ప్లాట్ల విక్రయాలను కొనసాగిస్తున్నారు. కలర్‌ఫుల్ బ్రోచర్లు, హోర్డింగ్‌లను ఏర్పాటు చేసి కస్టమర్లను ఆకర్షిస్తున్నారు. అంతేకాదు పలు సంస్థలు ఆన్‌లైన్‌లోనూ ప్లాట్ల దందాకు తెరలేపాయి.



బర్దీపూర్ గ్రామ శివారులో వెలసిన వెంచర్

నిబంధనలు బేఖాతరు

వెంచర్ ఏర్పాటుకు డీటీసీపీ అనుమతి కోసం దరఖాస్తు చేసుకున్న వారికి మొదటగా రెండు సంవత్సరాల కాలపరిమితితో లేఅవుట్ వేసేందుకు పర్మిషన్ ఇస్తారు. ఈలోగా వెంచర్లలో నిబంధనల మేరకు రోడ్డు, మొత్తం స్థలంలో 10 శాతం గ్రామ పంచాయతీ పేరిట మార్ట్‌గేజ్ చేయడం, అండర్ గ్రౌండ్ డ్రైనేజీ, విద్యుత్, తాగునీటి సౌకర్యం కల్పించాల్సి ఉంటుంది. ఇవి పూర్తయిన తరువాత ఇంజనీర్‌తో ధ్రువీకరణ పత్రాన్ని సమర్పించాలి. కానీ, వెంచర్ల నిర్వాహకులు ఇవేమీ పట్టనట్లుగా వ్యవహరిస్తున్నారు. ఏ వెంచర్ సరైన నిబంధనలు పాటిస్తూ సదుపాయలు ఏర్పాటు చేయకుండానే స్థలాలను విక్రయిస్తున్నది.



సిద్దాపూర్ ప్రధాన రహదారికి అనుకోని అసైన్డ్ భూముల నుంచి వేసిన తారు రోడ్డు

మండల కేంద్రాల నుంచి గ్రామాలకు

మహానగరానికి సమీపంలోని పటాన్‌చెరువు, సంగారెడ్డి, సదాశివపేట ప్రధాన రోడ్ల పక్కన ఎక్కువగా వెంచర్ల దందా కొనసాగేది. ఇటీవల జహీరాబాద్ పట్టణ ప్రధాన దారి సమీపంతో పాటు నిమ్జ్ ప్రాజెక్టు పరిసరాల్లో ఎక్కువగా వెంచర్లను ఏర్పాటు చేసి జోరుగా ప్లాట్లను విక్రయిస్తున్నారు. పలు మండల కేంద్రాలతో పాటు మారుమూల గ్రామాలకు వెంచర్ల దందా విస్తరించింది. ఝరాసంగంతో పాటు మండల పరిధిలోని బర్దీపూర్, చీలపల్లి, సిద్దాపూర్, కుప్పానగర్, చీల్కేపల్లి, ఏడాకులపల్లి, ఈదులపల్లి, ఏల్గోయి, గినియార్‌పల్లి గ్రామాల్లో రియల్ ఎస్టేట్ వ్యాపారులు విచ్చలవిడిగా వెంచర్లను ఏర్పాటు చేశారు. డీటీసీపీ(డిస్ట్రిక్ టౌన్ అండ్ కంట్రీ ప్లానింగ్) అనుమతులు ఉన్నాయంటూ పెద్దపెద్ద హోర్డింగ్‌లను ఏర్పాటు చేస్తున్నారు. ఆకర్షణీయమైన ప్రకటనలను గుప్పిస్తున్నారు. ఈ మధ్య వేగవంతమైన ప్రాసెసింగ్ పేరిట కొన్ని సంస్థలు ఆన్‌లైన్ ద్వారానే ప్లాట్ల విక్రయాన్ని కొనసాగిస్తుంది. కొంత డబ్బు చెల్లిస్తే బుకింగ్ చేసుకోవచ్చని నమ్మబలుకుతున్నాయి. గ్రాఫికల్ వెంచర్ లేఅవుట్‌ను చూపించి ఆన్‌లైన్‌లో దర్జాగా ప్లాట్లను బేరానికి పెడుతున్నాయి. హోర్డింగ్‌లు, ప్రకటనలు, కలర్‌ఫుల్ బ్రోచర్లను చూసిన కొందరు వీరి మాయలో పడి మోసానికి గురవుతున్నారని తెలుస్తుంది. వెంచర్ల నిర్వహకులు నామమాత్రపు సదుపాయాలతో సరిపుచ్చి, నిబంధనలను పాటించకుండానే స్థలాలను అంటగడుతున్నారు. ఇలాంటి వెంచర్లలో ప్లాట్లు తీసుకున్న వారి పరిస్థితి అగమ్యగోచరంగా మారుతోంది. ప్లాట్ ధర పెరగడం లేదు. అవసరానికి అమ్ముకుందామంటే తీసుకునే వారు దొరకడం లేదు. వెంచర్ల వ్యాపారులు కాసులను పోగేసుకుంటుండగా.. అందులో స్థలాలపై పెట్టుబడి పెట్టిన వారికి నయాపైసా లాభం చేకూరడం లేదు.

అసైన్డ్ భూముల నుంచి రోడ్డు

వెంచర్ల ఏర్పాటులో రియల్ వ్యాపారుల ఆగడాలకు అంతులేకుండా పోతుంది. అసైన్డ్ భూములను సైతం వదలడం లేదు. ఝరాసంగం మండలంలోని సిద్ధాపూర్ గ్రామ శివారులో ఓ సంస్థ 35 ఎకరాల్లో 379 ప్లాట్లను వేశారు.

మిగతా ఐదో పేజీ

మిల్లెట్స్‌తో సంపూర్ణ ఆరోగ్యం

- ఆ పంటల సాగుకు రైతులను ప్రోత్సహించాలి
- మిల్లెట్ నెట్‌వర్క్ ఇండియా సభ్యులు 7

వృథాగా డంపుయార్డులు

- గ్రామాల్లో పారిశుధ్యం అస్తవ్యస్తం
- అటకెక్కిన తడిపొడి చెత్త సేకరణ
- పట్టించుకోని అధికారులు 8

కాలువలో పడిన బైక్.. ఇద్దరి మృతి



రాములు, నర్సింలు(ఫైల్)

నర్సాపూర్, నవంబరు 6 (ఆంధ్రజ్యోతి): ప్రమాదవశాత్తు బైక్ అదుపు తప్పి కాలువలో పడిన ఘటనలో ఇద్దరు కాలువలో మునిగి చనిపోయారు. రాత్రి వేళ ప్రమాదం జరగడంతో ఘటనను ఎవరూ గుర్తించలేదు. బుధవారం అటుగా వెళ్తున్న వారు గమనించి పోలీసులకు సమాచారం ఇచ్చారు. పోలీసులు, కుటుంబసభ్యుల కథనం ప్రకారం.. నర్సాపూర్ మండలం కాగజ్‌మద్దూర్ గ్రామానికి చెందిన బోగ రాములు(43), సఫారి నర్సింలు(38) మంగళవారం బైక్‌పై నర్సాపూర్‌కు వచ్చి.. రాత్రి పొద్దు పోయిన తర్వాత తిరిగి తమ గ్రామానికి బయలు దేరారు. మార్గమధ్యంలో నర్సాపూర్ సమీపంలోని రాయరావు చెరువు నుంచి ఉన్న కట్టు కాలువ వద్ద వారి బైక్ అదుపు తప్పి.. కాలువలోకి దూసుకెళ్లింది. బైక్‌తో సహా రాములు, నర్సింలు పడిపోగా, నిండుగా నీరు ఉండటంతో ఇద్దరూ మునిగి చనిపోయారు. ఈ ప్రమాదాన్ని ఎవరూ గమనించకపోవడంతో ఇద్దరి మృతదేహాలు రాత్రంతా అందులోనే ఉండిపోయాయి. బుధవారం ఉదయం నర్సాపూర్‌కు చెందిన కొందరు అటుగా వెళ్తూ.. కాలువలో మృతదేహాలను గమనించి పోలీసులకు సమాచారం అందించారు. పోలీసులు వచ్చి మృతదేహాలను బయటికి తీసి, బంధువులకు సమాచారం ఇచ్చారు. రాములుకు భార్య లక్ష్మి, ఇద్దరు కూమార్తెలు, ఒక కుమారుడు ఉన్నారు. నర్సింలుకు భార్య సుహాసిని, ముగ్గురు కుమారులు ఉన్నారు. బంధువుల ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

డీఈవో ఆఫీస్‌లో బిక్కుబిక్కు!

శిథిలావస్థలో సంగారెడ్డి జిల్లా విద్యా శాఖ కార్యాలయం



డీఈవో కార్యాలయం శిథిలావస్థకు చేరి బీటలు వారగా పూసిన సిమెంట్ పూత

సంగారెడ్డి అర్బన్, నవంబరు 6(ఆంధ్రజ్యోతి) : 60 ఏళ్ల క్రితం నిర్మించిన భవనంలోనే సంగారెడ్డి డీఈవో కార్యాలయం కొనసాగుతున్నది. శిథిలావస్థకు చేరి ఎప్పుడు కూలుతుందో తెలియని పరిస్థితి నెలకొన్నది. కలెక్టర్ క్యాంపు ఆఫీస్‌కు ఎదురుగా ఉన్న భవనంలో విద్యాశాఖాధికారితో పాటు ఉద్యోగులు, సిబ్బంది బిక్కుబిక్కుమంటూ విధులు నిర్వహిస్తున్నారు. పెద్ద పెద్ద సంస్థలు, భారీ పరిశ్రమలు నెలకొని ఉన్న సంగారెడ్డి జిల్లా కేంద్రంలోని డీఈవో కార్యాలయం అధ్వానంగా ఉండడం విమర్శలకు తావిస్తున్నది. రెండు దశాబ్దాలుగా ప్రభుత్వాలు, కలెక్టర్లు, మంత్రులు మారుతున్నా జిల్లా విద్యాశాఖాధికారి కార్యాలయాన్ని నూతనంగా నిర్మించాలనే ఆలోచనే ఎవరూ చేయకపోవడం శోచనీయం. జిల్లా విద్యాశాఖాధికారి ప్రధాన కార్యాలయ భవనంతో పాటు ప్రభుత్వ పరీక్షల విభాగం శిథిలావస్థకు చేరింది. బీటలు వారిన ఆయా భవనాలకు ఈ మధ్యనే సిమెంట్ పూత పూసి చిన్నపాటిగా తాత్కాలిక మరమ్మతులు చేశారు. ఇక పక్కనున్న పరీక్షల విభాగం భవనం పూర్తిగా పాడై, ఫ్లోరింగ్ దెబ్బతిని మొక్కలు మొలిచాయి. ఈ కార్యాలయ ఇన్ వర్డ్-ఔట్ వర్డ్ విభాగాలు రేకుల గదిలో ఉండడం గమనార్హం. ఇది గట్టిగా వర్షం పడితే కూలిపోయే ప్రమాదం లేకపోలేదు. ఇక కార్యాలయ కాంపౌండ్ వాల్ పలు చోట్ల వర్షానికి కూలిపోయింది. జిల్లాలోని అన్ని పాఠశాలలు, ఉపాధ్యాయుల సమాచారం, ముఖ్యమైన ఫైల్స్ ఉండే ఈ ప్రధాన కార్యాలయం శిథిలావస్థకు చేరడం పట్ల తీవ్ర ఆందోళన వ్యక్తమవుతున్నది.



శిథిలావస్థకు చేరిన ప్రభుత్వ పరీక్షల విభాగం

రైతులు దళారులను నమ్మి మోసపోవద్దు

- మెదక్ కలెక్టర్ రాహుల్ రాజ్

టేక్మాల్ నవంబర్ 6 (ఆంధ్రజ్యోతి) : రైతులు దళారులపై ఆధారపడకుండా, ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల్లోనే తమ ఉత్పత్తులను విక్రయించాలని మెదక్ కలెక్టర్ రాహుల్‌రాజ్ సూచించారు. టేక్మాల్ మండలం ఎల్లుపేట గామంలోని ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని బుధవారం ఆయన పరిశీలించారు. కేంద్రానికి ధాన్యం తీసుకువచ్చిన రైతులను పలకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సేకరణ ప్రక్రియ సజావుగా జరిగేలా చర్యలు తీసుకోవాలన్నారు. తేమశాతం 17 కన్నా తక్కువ ఉంటే వెంటనే కొనుగోలు చేసి మిల్లులకు పంపాలని నిర్వాహకులకు తెలిపారు. రైతులు ధాన్యం తెచ్చిన వెంటనే తూకం వేయించి, రైస్‌మిల్లుకు పంపించాలని ఆదేశించారు. కొనుగోలు కేంద్రాలతో పాటు మిల్లుల వద్ద లోడింగ్, అన్ లోడింగ్ వెంటవెంటనే జరిగేలా అధికారులు పర్యవేక్షించాలన్నారు. అనంతరం టేక్మాల్‌లోని పశు వైద్యశాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. కలెక్టర్ వెంట డీఆర్డీవో పీడీ శ్రీనివాస్, తహసీల్దార్ తులసీరాం తదితరులు ఉన్నారు.

ఎన్యుమరేటర్లకు సహకరించాలి

సమగ్ర కుటంబ సర్వే కోసం ఇంటింటికీ వచ్చే ఎన్యుమరేటర్లకు ప్రజలు సహకరించాలని మెదక్ కలెక్టర్ రాహుల్‌రాజ్ కోరారు. బుధవారం టేక్మాల్ మండలం కోరంపల్లి గ్రామంలో సర్వేను కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సేకరించిన వివరాలను గోప్యంగా ఉంచుతామని, ఆందోళన చెందాల్సిన అవసరం లేదన్నారు. సిబ్బంది మొదటగా 8వ తేదీ వరకు ఇళ్లను సందర్శించి జాబితాను రూపొందిస్తారని, అనంతరం ప్రభుత్వం ఇచ్చే ఫామ్ ప్రకారం వివరాలను సేకరిస్తారన్నారు. మూడు స్థాయిల్లో సర్వేను పర్యవేక్షిస్తామన్నారు.



హోరాహోరీగా హాకీ పోటీలు

సంగారెడ్డిలోని అంబేడ్కర్ స్టేడియంలో స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో అండర్-17 బాలుర 68వ రాష్ట్ర స్థాయి హాకీ టోర్నమెంట్ బుధవారం పోటాపోటీగా సాగింది. రెండో రోజు జిల్లా జట్లు హోరాహోరీగా తలపడ్డాయి.

- సంగారెడ్డి అర్బన్, నవంబరు 6(ఆంధ్రజ్యోతి)

రేపే బ్రహ్మాండమైన విడుదల



సప్తగిరి 70 - ఆర్.టి.సి.క్రాస్‌రోడ్స్
ENJOY 4K LASER PROJECTION & DOLBY ATMOS SOUND
11.00,2.00,6.00,9.00

తారకరామ 70ఎంఎం - కాచిగూడ 11.00,2.00,6.00,9.00
భ్రమరాంబ 70ఎంఎం - కూకట్‌పల్లి 11.00,2.00,6.00,9.00
ఇంద్రనాగేంద్ర 70 - కర్మన్‌ఘాట్ 11.00,2.00,6.00,9.00
మహాలక్ష్మి కాంప్లెక్స్ - కొత్తపేట 11.00,2.00,6.00,9.00
లక్ష్మి 70ఎంఎం - కర్మన్‌ఘాట్ 11.00,2.00,6.00,9.00
తాళ్లూరి 70ఎంఎం - ఇసిఐఎల్ 11.00,2.00,6.00,9.00

ప్రసాద్స్ - ఎన్.టి.ఆర్ గార్డెన్స్ 9.00,1.00,6.00,11.00
ఎ.ఎం.బి. సినిమాస్ - గచ్చిబౌలి 10.35,4.30,7.25,10.35
సెంట్రల్‌మాల్ - పంజాగుట్ట 1.20,7.15
ఫోరం మాల్ - కూకట్‌పల్లి 11.00,1.45,7.55
ఆర్.కె. - బంజారాహిల్స్ 8.15pm
ఇనార్బిట్‌మాల్ - మాదాపూర్ 2.00,7.55
గలేరియా - పంజాగుట్ట 11.00,7.55
ఐకాన్ - హైటెక్‌సిటీ 11.15,10.50
పివిఆర్ - ఎర్రమంజిల్ 2.30,5.15
పివిఆర్ - ముసారాంబాగ్ 11.00,8.25
ప్రిస్టన్‌మాల్ - గచ్చిబౌలి 11.10,8.05
అట్రియమ్ - గచ్చిబౌలి 2.35,7.55
ప్రిస్మ్ మాల్ - గచ్చిబౌలి 11.15,5.15
జి.వి.కె.మాల్ - బంజారాహిల్స్ 11.15,7.40
ఎం.పి మాల్ - కాచిగూడ 11.15,7.50
జిఎస్ఎమ్ - మదీనగూడ 11.10,7.40
నెక్లెస్ సత్య - కవాడిగూడ 11.00,7.30
అశోకా మాల్ - కూకట్‌పల్లి వై జంక్షన్ 11.00,7.30
మంజీరామాల్ - కూకట్‌పల్లి 12.00,8.15
సి.సి.పి.ఎల్ - మల్కాజ్‌గిరి 1.25,7.50
మంత్రామాల్- అత్తాపూర్ 11.15,8.00
సుధా - శాలిబండ 12.00,4.50
డిఎస్ఎల్ మాల్ - ఉప్పల్ 4.30,11.00
ఏషియన్ సత్యం - అమీర్‌పేట్ 10.35,1.25,4.45,7.40,10.45
ఏషియన్ సినీమార్ట్ - ఆర్.సి.పురం 10.45,1.30,4.20,10.30
సినీ ప్లానెట్ - కొంపల్లి 10.40,1.35,7.40
ఏషియన్ సినీస్క్వేర్ - ఉప్పల్ 10.50,4.30,7.30,10.45
రాధిక - కాప్రా 10.50,4.30,7.35
ఎంక్యూబ్ మాల్ - అత్తాపూర్ 10.45,4.35,10.20
ఎంజెఆర్ సినీస్క్వేర్ - నారపల్లి 10.45,1.40,10.40
శాలిని శివాని - దిల్‌సుఖ్‌నగర్ 2.00,10.40
సినిమాస్ - బాలానగర్ 2.00,10.40
సినిమాస్ - చందానగర్ 2.00,10.40
సినీటౌన్ - మియాపూర్ 2.30pm
రాఘవేంద్ర - మల్కాజ్‌గిరి 2.30pm
జిపిఆర్ మాల్ - కూకట్‌పల్లి
మూవీటైమ్ - అమీర్‌పేట్ 11.00,4.30,10.00
ఎస్.ఎల్.ఎన్ - గచ్చిబౌలి 9.30,3.30,8.00,10.55
స్కై మాల్ - సనత్‌నగర్ 11.00,10.00
శివగంగ - దిల్‌సుఖ్‌నగర్ 11.00,6.00
షా షహెన్‌షా - చింతల్ 2.45pm
విజయలక్ష్మి - ఎల్.బి.నగర్
టివోలి - సికింద్రాబాద్ 11.15,2.00,7.50
లక్ష్మీకళ - మూసాపేట్ 11.15,2.30,9.30
మూవీమ్యాక్స్ - మౌలాలి
జె.పి.సినిమాస్ - చందానగర్ 10.40,1.40,4.35,10.40
అపర్ణ సినిమాస్ - నల్లగండ్ల 10.30,1.55

వెంకటరమణపద్మావతి - కాచిగూడ 11.00,2.00,6.00,9.00
సినెప్లెక్స్ సన్‌షైన్ - ఖైరతాబాద్ 11.30,6.30
మెగా 70ఎంఎం - దిల్‌సుఖ్‌నగర్ 11.00,2.00,6.00,9.00
విజేత 70ఎంఎం ఎ/సి - బోరబండ 11.00,2.00,6.00,9.00
శ్రీరమణ కాంప్లెక్స్ - అంబర్‌పేట్ 11.00,2.00,6.00,9.00
ఆరాధన 70ఎంఎం - తార్నాక 11.00,2.00,6.00,9.00
స్వప్న కాంప్లెక్స్ - కాటెదాన్ 2.00pm
భుజంగ 70ఎంఎం - జీడిమెట్ల 11.00,2.00,6.00,9.00

GLOBAL CINEMAS RELEASE

రేపే బ్రహ్మాండమైన విడుదల



ఏషియన్ సినీస్క్వేర్ - ఉప్పల్

సెంట్రల్‌మాల్ - పంజాగుట్ట
ఫోరం మాల్ - కూకట్‌పల్లి
ఇనార్బిట్‌మాల్ - మాదాపూర్
గలేరియా - పంజాగుట్ట
ఐకాన్ - హైటెక్‌సిటీ
పివిఆర్ సినిమాస్ - ముసారాంబాగ్
జి.వి.కె.మాల్ - బంజారాహిల్స్
ఎం.పి మాల్ - కాచిగూడ
జిఎస్ఎమ్ - మదీనగూడ
నెక్లెస్ సత్య - కవాడిగూడ
అశోకా మాల్ - కూకట్‌పల్లి వై జంక్షన్
డిఎస్ఎల్ మాల్ - ఉప్పల్
సినీ ప్లానెట్ - కొంపల్లి
ఎంజెఆర్ సినీస్క్వేర్ - నారపల్లి
జె.పి.సినిమాస్ - చందానగర్
ఎస్2 - వరంగల్
శ్రీదేవి - హన్మకొండ
శ్రీనివాస - కరీంనగర్
గీతా - నిజామాబాద్
వేణుమాల్- నిజామాబాద్
GHR కాంప్లెక్స్- కోదాడ
సినిమాస్ - ఆర్మూర్
తిరుమల - మహబూబ్‌నగర్
CN గెలాక్సీ ఎ/సి - ఖమ్మం
బృందావన్ ఎ/సి - ఆర్మూర్

NTR CINEMAS



సప్తగిరి 70ఎంఎం ఎ/సి - ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్
Enjoy 4k Laser Projection & Dolby Atmos Sound
11.00,2.00,6.00,9.00

ఎ.ఎం.బి. - గచ్చిబౌలి 4.05pm

ఫోరం మాల్ - కూకట్‌పల్లి 7.25,10.50
ఇనార్బిట్‌మాల్ - మాదాపూర్ 11.00pm
గలేరియా - పంజాగుట్ట 7.25,10.50
ఐకాన్ - హైటెక్‌సిటీ 7.50pm
పివిఆర్ - ఎర్రమంజిల్ 4.25pm
పివిఆర్ - ముసారాంబాగ్ 10.45pm
ప్రిస్టన్ మాల్ - గచ్చిబౌలి 4.15pm
అట్రియమ్ - గచ్చిబౌలి 9.50,7.45
జిఎస్ఎమ్ - మదీనగూడ 1.25pm
నెక్లెస్ సత్య - కవాడిగూడ 12.15,3.40,7.05
డిఎస్ఎల్ మాల్ - ఉప్పల్ 10.00,11.15
సినీస్క్వేర్ - ఉప్పల్ 4.40,7.40
ఎంక్యూబ్ మాల్ - అత్తాపూర్ 1.30,7.25
ఎంజెఆర్ సినీస్క్వేర్ - నారపల్లి 7.40pm
సినిమాస్ - చందానగర్ 1.35pm
ఎస్.ఎల్.ఎన్ - గచ్చిబౌలి 1.00pm
లక్ష్మీకళ - మూసాపేట్ 2.40pm
మూవీమ్యాక్స్ - మౌలాలి 10.00,4.00

GLOBAL CINEMAS RELEASE

నేడే బ్రహ్మాండమైన విడుదల



శాంతి 70 - నారాయణగూడ 11.00,2.00,6.00,9.00
తాళ్లూరి కాంప్లెక్స్ ఎ/సి - ఇసిఐఎల్ 11.00am

ప్రసాద్స్ - ఎన్.టి.ఆర్ గార్డెన్స్ 2.15pm
ఎ.ఎం.బి. - గచ్చిబౌలి 10.25,7.30
సెంట్రల్‌మాల్ - పంజాగుట్ట 1.55,8.10
ఫోరం మాల్ - కూకట్‌పల్లి 1.45,7.50,11.10
ఆర్.కె. - బంజారాహిల్స్ 1.30pm
ఇనార్బిట్‌మాల్ - మాదాపూర్ 1.10,11.00
గలేరియా - పంజాగుట్ట 1.00,11.10
ఐకాన్ - హైటెక్‌సిటీ 4.55,11.10
పివిఆర్ - ఎర్రమంజిల్ 4.50,11.00
పివిఆర్ - ముసారాంబాగ్ 1.05,11.00
ప్రిస్టన్‌మాల్ - గచ్చిబౌలి 1.30,7.50
అట్రియమ్ - గచ్చిబౌలి 11.00,8.00
ప్రిస్మ్ మాల్ - గచ్చిబౌలి 1.50,8.00
జి.వి.కె.మాల్ - బంజారాహిల్స్ 1.30,7.40
ఎం.పి మాల్ - కాచిగూడ 11.00,8.00
జిఎస్ఎమ్ - మదీనగూడ 10.40,4.50,10.30
నెక్లెస్ సత్య - కవాడిగూడ 1.25,7.45
అశోకా మాల్ - కూకట్‌పల్లి వై జంక్షన్ 1.40,7.50
మంజీరామాల్ - కూకట్‌పల్లి 1.00,4.25
సి.సి.పి.ఎల్ - మల్కాజ్‌గిరి 1.00,10.50
మంత్రామాల్- అత్తాపూర్ 4.30,11.15
సుధా - శాలిబండ 1.05,6.45
డిఎస్ఎల్ మాల్ - ఉప్పల్ 4.45,11.15
సత్యం - అమీర్‌పేట్ 4.40pm
సినీమార్ట్ - ఆర్.సి.పురం 10.50,7.45
సినీ ప్లానెట్ - కొంపల్లి 1.40pm
ఏషియన్ సినీస్క్వేర్ - ఉప్పల్ 11.00,4.35
ఏషియన్ రాధిక - కాప్రా 4.35pm
ఎంక్యూబ్ మాల్ - అత్తాపూర్ 10.50pm
ఎంజెఆర్ సినీస్క్వేర్ - నారపల్లి 1.35pm
శాలిని శివాని - దిల్‌సుఖ్‌నగర్ 1.55,7.55
సినిమాస్ - బాలానగర్ 1.55,7.55
సినిమాస్ - చందానగర్ 1.55,7.55
సినీటౌన్ - మియాపూర్ 5.20,8.15
రాఘవేంద్ర - మల్కాజ్‌గిరి 5.20,8.15
జిపిఆర్ మాల్ - కూకట్‌పల్లి 10.30am
మూవీటైమ్ - అమీర్‌పేట్ 1.00,10.30
ఎస్.ఎల్.ఎన్ - గచ్చిబౌలి 10.30,5.00,10.55
స్కై మాల్ - సనత్‌నగర్ 7.30pm
టివోలి - సికింద్రాబాద్ 1.40pm
లక్ష్మీకళ - మూసాపేట్ 11.30am
మూవీమ్యాక్స్ - మౌలాలి 12.30pm తరువాత 7.30pm
జె.పి.సినిమాస్ - చందానగర్ 11.00,4.30
అపర్ణ సినిమాస్ - నల్లగండ్ల 10.20,4.30

GLOBAL CINEMAS RELEASE


రేపే బ్రహ్మాండమైన విడుదల



ప్రసాద్స్ - ఎన్.టి.ఆర్ గార్డెన్స్
ఎ.ఎం.బి - గచ్చిబౌలి
సెంట్రల్‌మాల్ - పంజాగుట్ట
ఫోరం మాల్ - కూకట్‌పల్లి
ఆర్.కె. - బంజారాహిల్స్
ఇనార్బిట్‌మాల్ - మాదాపూర్
గలేరియా - పంజాగుట్ట
ఐకాన్ - హైటెక్‌సిటీ
పివిఆర్ సినిమాస్ - ఎర్రమంజిల్
పివిఆర్ సినిమాస్ - ముసారాంబాగ్
ప్రిస్టన్‌మాల్ - గచ్చిబౌలి
ప్రిస్మ్‌మాల్ - గచ్చిబౌలి
జి.వి.కె.మాల్ - బంజారాహిల్స్
ఎం.పి మాల్ - కాచిగూడ
జిఎస్ఎమ్ - మదీనగూడ
నెక్లెస్ సత్య - కవాడిగూడ
అశోకా మాల్ - కూకట్‌పల్లి వై జంక్షన్
మంజీరామాల్ - కూకట్‌పల్లి
సి.సి.పి.ఎల్ - మల్కాజ్‌గిరి
మంత్రామాల్- అత్తాపూర్
డిఎస్ఎల్ మాల్ - ఉప్పల్
ఏషియన్ సత్యం - అమీర్‌పేట్
ఏషియన్ సినీమార్ట్ - ఆర్.సి.పురం
సినీ ప్లానెట్ - కొంపల్లి
ఏషియన్ సినీస్క్వేర్ - ఉప్పల్
ఏషియన్ రాధిక - కాప్రా
ఎంక్యూబ్ మాల్ - అత్తాపూర్
ఎంజెఆర్ సినీస్క్వేర్ - నారపల్లి
శాలిని శివాని - దిల్‌సుఖ్‌నగర్
సినిమాస్ - బాలానగర్
సినిమాస్ - చందానగర్
సినీటౌన్ - మియాపూర్
జిపిఆర్ మాల్ - కూకట్‌పల్లి
మూవీటైమ్ - అమీర్‌పేట
ఎస్.ఎల్.ఎన్ - గచ్చిబౌలి
స్కై మాల్ - సనత్‌నగర్
టివోలి - సికింద్రాబాద్
విజయలక్ష్మి - ఎల్.బి.నగర్
షా షహెన్‌షా - చింతల్
మూవీమ్యాక్స్ - మౌలాలి
జె.పి.సినిమాస్ - చందానగర్
అపర్ణ సినిమాస్ - నల్లగండ్ల

ANWIKA ARTS - 9246547212

రేపే బ్రహ్మాండమైన విడుదల



సెంట్రల్‌మాల్ - పంజాగుట్ట
ఫోరం మాల్ - కూకట్‌పల్లి
ఆర్.కె. - బంజారాహిల్స్
ఇనార్బిట్‌మాల్ - మాదాపూర్
గలేరియా - పంజాగుట్ట
ఐకాన్ - హైటెక్‌సిటీ
పివిఆర్ సినిమాస్ - ఎర్రమంజిల్
పివిఆర్ సినిమాస్ - ముసారాంబాగ్
ప్రిస్టన్‌మాల్ - గచ్చిబౌలి
అట్రియమ్ - గచ్చిబౌలి
ప్రిస్మ్‌మాల్ - గచ్చిబౌలి
జి.వి.కె.మాల్ - బంజారాహిల్స్
ఎం.పి మాల్ - కాచిగూడ
జిఎస్ఎమ్ - మదీనగూడ
నెక్లెస్ సత్య - కవాడిగూడ
అశోకా మాల్ - కూకట్‌పల్లి వై జంక్షన్
శాలిని శివాని - దిల్‌సుఖ్‌నగర్
సినిమాస్ - బాలానగర్
సినిమాస్ - చందానగర్
సినీటౌన్ - మియాపూర్
రాఘవేంద్ర - మల్కాజ్‌గిరి

రేపే బ్రహ్మాండమైన విడుదల



లక్ష్మీకళ సినీప్రైడ్ ఎ/సి - మూసాపేట్

సెంట్రల్‌మాల్ - పంజాగుట్ట
ఫోరం మాల్ - కూకట్‌పల్లి
ఇనార్బిట్‌మాల్ - మాదాపూర్
గలేరియా - పంజాగుట్ట
ఐకాన్ - హైటెక్‌సిటీ
పివిఆర్ సినిమాస్ - ముసారాంబాగ్
జి.వి.కె.మాల్ - బంజారాహిల్స్
ఎం.పి మాల్ - కాచిగూడ
జిఎస్ఎమ్ - మదీనగూడ
నెక్లెస్ సత్య - కవాడిగూడ
అశోకా మాల్ - కూకట్‌పల్లి వై జంక్షన్
డిఎస్ఎల్ మాల్ - ఉప్పల్
సినీ ప్లానెట్ - కొంపల్లి
ఏషియన్ సినీస్క్వేర్ - ఉప్పల్
జె.పి.సినిమాస్ - చందానగర్
ఎస్2 - వరంగల్
శ్రీదేవి - హన్మకొండ
శ్రీనివాస - కరీంనగర్
గీతా - నిజామాబాద్
వేణుమాల్- నిజామాబాద్
GHR కాంప్లెక్స్- కోదాడ
సినిమాస్ - ఆర్మూర్
తిరుమల - మహబూబ్‌నగర్
భవాని 70 ఎంఎం - కొత్తకోట
శ్రీరామ 70 - నాగర్‌కర్నూల్
శ్రీనివాస 70 - చొప్పదండి
తిరుమల 70 - గజ్వేల్
నేషనల్ 70 ఎంఎం - కల్వకుర్తి
రామకృష్ణ 70ఎంఎం - ఎల్లారెడ్డిపేట
శివశక్తి 70ఎంఎం - తాండూర్

ONE MEDIA thro GANESH BHARI 9296509333

రేపే బ్రహ్మాండమైన విడుదల



ప్రసాద్స్ - ఎన్.టి.ఆర్ గార్డెన్స్
ఎ.ఎం.బి - గచ్చిబౌలి
సెంట్రల్‌మాల్ - పంజాగుట్ట
ఫోరం మాల్ - కూకట్‌పల్లి
ఆర్.కె. - బంజారాహిల్స్
ఇనార్బిట్‌మాల్ - మాదాపూర్
గలేరియా - పంజాగుట్ట
ఐకాన్ - హైటెక్‌సిటీ
పివిఆర్ సినిమాస్ - ఎర్రమంజిల్
పివిఆర్ సినిమాస్ - ముసారాంబాగ్
ప్రిస్టన్‌మాల్ - గచ్చిబౌలి
ప్రిస్మ్‌మాల్ - గచ్చిబౌలి
జి.వి.కె.మాల్ - బంజారాహిల్స్
ఎం.పి మాల్ - కాచిగూడ
జిఎస్ఎమ్ - మదీనగూడ
నెక్లెస్ సత్య - కవాడిగూడ
అశోకా మాల్ - కూకట్‌పల్లి వై జంక్షన్
మంజీరామాల్ - కూకట్‌పల్లి
సి.సి.పి.ఎల్ - మల్కాజ్‌గిరి
మంత్రామాల్- అత్తాపూర్
డిఎస్ఎల్ మాల్ - ఉప్పల్
ఏషియన్ సత్యం - అమీర్‌పేట్
ఏషియన్ సినీమార్ట్ - ఆర్.సి.పురం
సినీ ప్లానెట్ - కొంపల్లి
ఏషియన్ సినీస్క్వేర్ - ఉప్పల్
ఏషియన్ రాధిక - కాప్రా
ఎంక్యూబ్ మాల్ - అత్తాపూర్
ఎంజెఆర్ సినీస్క్వేర్ - నారపల్లి
శాలిని శివాని - దిల్‌సుఖ్‌నగర్
సినిమాస్ - బాలానగర్
సినిమాస్ - చందానగర్
సినీటౌన్ - మియాపూర్
జిపిఆర్ మాల్ - కూకట్‌పల్లి
మూవీటైమ్ - అమీర్‌పేట
ఎస్.ఎల్.ఎన్ - గచ్చిబౌలి
స్కై మాల్ - సనత్‌నగర్
టివోలి - సికింద్రాబాద్
విజయలక్ష్మి - ఎల్.బి.నగర్
షా షహెన్‌షా - చింతల్
మూవీమ్యాక్స్ - మౌలాలి
జె.పి.సినిమాస్ - చందానగర్
అపర్ణ సినిమాస్ - నల్లగండ్ల

PARAM JYOTHI FILMS

రేపే బ్రహ్మాండమైన విడుదల



మహాలక్ష్మి కాంప్లెక్స్ - కొత్తపేట 6.15pm

ప్రసాద్స్ - ఎన్.టి.ఆర్ గార్డెన్స్ 9.00,3.25
ఎ.ఎం.బి - గచ్చిబౌలి 4.25,10.10
సెంట్రల్‌మాల్ - పంజాగుట్ట 1.35pm
ఫోరం మాల్ - కూకట్‌పల్లి 5.20,10.50
ఆర్.కె. - బంజారాహిల్స్ 5.00pm
ఇనార్బిట్‌మాల్ - మాదాపూర్ 8.00pm
గలేరియా - పంజాగుట్ట 10.50pm
ఐకాన్ - హైటెక్‌సిటీ 1.35pm
పివిఆర్ సినిమాస్ - ఎర్రమంజిల్ 5.05pm
పివిఆర్ సినిమాస్ - ముసారాంబాగ్ 5.00pm
ప్రిస్టన్‌మాల్ - గచ్చిబౌలి 4.40pm
అట్రియమ్ - గచ్చిబౌలి 1.35pm
ప్రిస్మ్‌మాల్ - గచ్చిబౌలి 8.00pm
జి.వి.కె.మాల్ - బంజారాహిల్స్ 1.30pm
జిఎస్ఎమ్ - మదీనగూడ 11.20,7.50
నెక్లెస్ సత్య - కవాడిగూడ 7.50pm
అశోకా మాల్ - కూకట్‌పల్లి వై జంక్షన్ 4.30pm
మంజీరామాల్ - కూకట్‌పల్లి 2.35pm
సి.సి.పి.ఎల్ - మల్కాజ్‌గిరి 8.05pm
మంత్రామాల్- అత్తాపూర్ 8.25pm
డిఎస్ఎల్ మాల్ - ఉప్పల్ 8.05pm
సుధా - శాలిబండ 2.30pm
ఏషియన్ సత్యం - అమీర్‌పేట్ 1.30pm
ఏషియన్ సినీమార్ట్ - ఆర్.సి.పురం 1.25pm
సినీ ప్లానెట్ - కొంపల్లి 1.20pm
ఏషియన్ సినీస్క్వేర్ - ఉప్పల్ 1.35pm
ఎంక్యూబ్ మాల్ - అత్తాపూర్ 1.45pm
ఎంజెఆర్ సినీస్క్వేర్ - నారపల్లి 7.30pm
శాలిని శివాని - దిల్‌సుఖ్‌నగర్ 1.50pm
సినిమాస్ - బాలానగర్ 1.50pm
సినిమాస్ - చందానగర్ 4.50pm
సినీటౌన్ - మియాపూర్ 8.00pm
రాఘవేంద్ర - మల్కాజ్‌గిరి 8.00pm
విజయలక్ష్మి - ఎల్.బి.నగర్ 1.30pm
లక్ష్మీకళ - మూసాపేట్ 11.30am
జె.పి.సినిమాస్ - చందానగర్ 7.40pm

రేపే బ్రహ్మాండమైన విడుదల



ప్రసాద్స్ - ఎన్.టి.ఆర్ గార్డెన్స్
ఎ.ఎం.బి - గచ్చిబౌలి
సెంట్రల్‌మాల్ - పంజాగుట్ట
ఫోరం మాల్ - కూకట్‌పల్లి
ఆర్.కె. - బంజారాహిల్స్
ఇనార్బిట్‌మాల్ - మాదాపూర్
గలేరియా - పంజాగుట్ట
ఐకాన్ - హైటెక్‌సిటీ
పివిఆర్ సినిమాస్ - ఎర్రమంజిల్
పివిఆర్ సినిమాస్ - ముసారాంబాగ్
ప్రిస్టన్‌మాల్ - గచ్చిబౌలి
ప్రిస్మ్‌మాల్ - గచ్చిబౌలి
జి.వి.కె.మాల్ - బంజారాహిల్స్
ఎం.పి మాల్ - కాచిగూడ
జిఎస్ఎమ్ - మదీనగూడ
నెక్లెస్ సత్య - కవాడిగూడ
అశోకా మాల్ - కూకట్‌పల్లి వై జంక్షన్
మంజీరామాల్ - కూకట్‌పల్లి
సి.సి.పి.ఎల్ - మల్కాజ్‌గిరి
మంత్రామాల్- అత్తాపూర్
డిఎస్ఎల్ మాల్ - ఉప్పల్
ఏషియన్ సత్యం - అమీర్‌పేట్
ఏషియన్ సినీమార్ట్ - ఆర్.సి.పురం
సినీ ప్లానెట్ - కొంపల్లి
ఏషియన్ సినీస్క్వేర్ - ఉప్పల్
ఏషియన్ రాధిక - కాప్రా
ఎంక్యూబ్ మాల్ - అత్తాపూర్
ఎంజెఆర్ సినీస్క్వేర్ - నారపల్లి
శాలిని శివాని - దిల్‌సుఖ్‌నగర్
సినిమాస్ - బాలానగర్
సినిమాస్ - చందానగర్
సినీటౌన్ - మియాపూర్
జిపిఆర్ మాల్ - కూకట్‌పల్లి
మూవీటైమ్ - అమీర్‌పేట
ఎస్.ఎల్.ఎన్ - గచ్చిబౌలి
స్కై మాల్ - సనత్‌నగర్
టివోలి - సికింద్రాబాద్
విజయలక్ష్మి - ఎల్.బి.నగర్
షా షహెన్‌షా - చింతల్
మూవీమ్యాక్స్ - మౌలాలి
జె.పి.సినిమాస్ - చందానగర్
అపర్ణ సినిమాస్ - నల్లగండ్ల

రేపే బ్రహ్మాండమైన విడుదల



లక్ష్మీకళ సినీప్రైడ్ ఎ/సి - మూసాపేట్

సెంట్రల్‌మాల్ - పంజాగుట్ట
ఫోరం మాల్ - కూకట్‌పల్లి
ఇనార్బిట్‌మాల్ - మాదాపూర్
గలేరియా - పంజాగుట్ట
ఐకాన్ - హైటెక్‌సిటీ
పివిఆర్ సినిమాస్ - ముసారాంబాగ్
జి.వి.కె.మాల్ - బంజారాహిల్స్
ఎం.పి మాల్ - కాచిగూడ
జిఎస్ఎమ్ - మదీనగూడ
నెక్లెస్ సత్య - కవాడిగూడ
అశోకా మాల్ - కూకట్‌పల్లి వై జంక్షన్
డిఎస్ఎల్ మాల్ - ఉప్పల్
సినీ ప్లానెట్ - కొంపల్లి
ఏషియన్ సినీస్క్వేర్ - ఉప్పల్
జె.పి.సినిమాస్ - చందానగర్
ఎస్2 - వరంగల్
శ్రీదేవి - హన్మకొండ
శ్రీనివాస - కరీంనగర్
గీతా - నిజామాబాద్
వేణుమాల్- నిజామాబాద్
GHR కాంప్లెక్స్- కోదాడ
సినిమాస్ - ఆర్మూర్
తిరుమల - మహబూబ్‌నగర్
CN గెలాక్సీ 70 - ఖమ్మం
బృందావన్ 70 - ఆర్మూర్

SUCHIN CINEMAS LLP thro NTR Cinemas

రేపే బ్రహ్మాండమైన విడుదల



సెంట్రల్‌మాల్ - పంజాగుట్ట
ఫోరం మాల్ - కూకట్‌పల్లి
ఆర్.కె. - బంజారాహిల్స్
ఇనార్బిట్‌మాల్ - మాదాపూర్
గలేరియా - పంజాగుట్ట
ఐకాన్ - హైటెక్‌సిటీ
పివిఆర్ సినిమాస్ - ఎర్రమంజిల్
పివిఆర్ సినిమాస్ - ముసారాంబాగ్
ప్రిస్టన్‌మాల్ - గచ్చిబౌలి
ప్రిస్మ్‌మాల్ - గచ్చిబౌలి
జి.వి.కె.మాల్ - బంజారాహిల్స్
ఎం.పి మాల్ - కాచిగూడ
జిఎస్ఎమ్ - మదీనగూడ
నెక్లెస్ సత్య - కవాడిగూడ
అశోకా మాల్ - కూకట్‌పల్లి వై జంక్షన్
శాలిని శివాని - దిల్‌సుఖ్‌నగర్
సినిమాస్ - బాలానగర్
సినిమాస్ - చందానగర్
సినీటౌన్ - మియాపూర్
ప్రసాద్స్ - ఎన్.టి.ఆర్ గార్డెన్స్
ఎ.ఎం.బి - గచ్చిబౌలి
మంజీరామాల్ - కూకట్‌పల్లి
సి.సి.పి.ఎల్ - మల్కాజ్‌గిరి
మంత్రామాల్- అత్తాపూర్
డిఎస్ఎల్ మాల్ - ఉప్పల్
ఏషియన్ సత్యం - అమీర్‌పేట్
ఏషియన్ సినీమార్ట్ - ఆర్.సి.పురం
సినీ ప్లానెట్ - కొంపల్లి
ఏషియన్ సినీస్క్వేర్ - ఉప్పల్
ఏషియన్ రాధిక - కాప్రా
ఎంక్యూబ్ మాల్ - అత్తాపూర్
ఎంజెఆర్ సినీస్క్వేర్ - నారపల్లి
జిపిఆర్ మాల్ - కూకట్‌పల్లి
మూవీటైమ్ - అమీర్‌పేట
ఎస్.ఎల్.ఎన్ - గచ్చిబౌలి
స్కై మాల్ - సనత్‌నగర్
టివోలి - సికింద్రాబాద్
విజయలక్ష్మి - ఎల్.బి.నగర్
షా షహెన్‌షా - చింతల్
మూవీమ్యాక్స్ - మౌలాలి
జె.పి.సినిమాస్ - చందానగర్
అపర్ణ సినిమాస్ - నల్లగండ్ల

MYTHRI MOVIE DISTRIBUTORS

UNANIMOUS DIWALI BLOCKBUSTER



దేవి 70ఎంఎం ఎ/సి - ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్
Enjoy 4k Laser Projection & Dolby Atmos Sound
11.00,2.30,6.00,9.15


సంగీత 70 - ఆర్.సి.పురం 11.00,2.00,6.00,9.00
ఈశ్వర్ 70 - అత్తాపూర్ 11.00,2.00,6.00,9.00
శ్రీలక్ష్మి/ఇంద్రనాగేంద్ర - కర్మన్‌ఘాట్ 11.30,2.30,6.30,9.30
శివశక్తి 70ఎంఎం - కాప్రా 11.00,2.30,6.00,9.30
రాజధాని డీలక్స్ - దిల్‌సుఖ్‌నగర్ 11.15,2.15,6.15,9.15
విశ్వనాథ్ 70 ఎ/సి - కూకట్‌పల్లి 11.45,2.45,6.45,9.45

ప్రసాద్స్ - ఎన్.టి.ఆర్ గార్డెన్స్ 9.15,12.00,2.45,5.30,8.10,11.00
ఎ.ఎం.బి - గచ్చిబౌలి 10.05,1.05,4.10,7.15,7.30,10.20
సెంట్రల్‌మాల్ - పంజాగుట్ట 9.30,12.45,4.00,7.15,10.30
ఫోరం మాల్ - కూకట్‌పల్లి 9.30,10.15,12.45,4.00,7.15,7.55,10.30,11.15
ఆర్.కె. - బంజారాహిల్స్ 9.45,7.45,11.00
ఇనార్బిట్‌మాల్ - మాదాపూర్ 9.45,1.00,4.15,7.30,10.45
గలేరియా - పంజాగుట్ట 9.45,1.00,4.15,4.40,7.30,7.55,10.45
ఐకాన్ - హైటెక్‌సిటీ 10.00,1.15,4.30,7.45,11.00
పివిఆర్ సినిమాస్ - ఎర్రమంజిల్ 9.30,12.45,4.00,7.15,7.55,10.30
పివిఆర్ సినిమాస్ - ముసారాంబాగ్ 9.45,1.00,4.15,7.30,7.55,10.45
ప్రిస్టన్‌మాల్ - గచ్చిబౌలి 9.45,1.00,4.15,7.30,10.45
అట్రియమ్ - గచ్చిబౌలి 9.30,12.45,4.00,7.15,10.30
ప్రిస్మ్‌మాల్ - గచ్చిబౌలి 9.50,1.05,4.20,7.35,10.50
జి.వి.కె.మాల్ - బంజారాహిల్స్ 10.00,1.15,3.40,4.30,7.45,11.00
ఎం.పి మాల్ - కాచిగూడ 9.40,12.55,4.10,7.25,10.40
జిఎస్ఎమ్ - మదీనగూడ 9.10,10.00,1.15,4.00,4.30,7.15,7.45,10.50,11.00
నెక్లెస్ సత్య - కవాడిగూడ 9.00,10.00,1.15,4.30,7.45,10.30,11.00
అశోకా మాల్ - కూకట్‌పల్లి వై జంక్షన్ 9.50,1.05,4.20,7.35,10.50
మంజీరామాల్ - కూకట్‌పల్లి 10.00,1.15,4.30,7.45,11.00
సి.సి.పి.ఎల్ - మల్కాజ్‌గిరి 10.00,1.15,4.30,7.45,11.00
మంత్రామాల్- అత్తాపూర్ 10.00,1.15,4.50,7.20,8.05,10.35
సుధా - శాలిబండ 1.35,4.50,8.05,11.20
డిఎస్ఎల్ మాల్ - ఉప్పల్ 10.00,1.15,4.30,7.30,7.45,11.00
ఏషియన్ సత్యం - అమీర్‌పేట్ 10.30,1.30,4.20,7.45,10.40
ఏషియన్ సినీమార్ట్ - ఆర్.సి.పురం 10.40,1.35,4.30,7.35,10.30
సినీ ప్లానెట్ - కొంపల్లి 10.40,1.35,4.35,7.45,10.40
ఏషియన్ సినీస్క్వేర్ - ఉప్పల్ 10.40,1.45,4.45,7.45,10.45
ఏషియన్ రాధిక - కాప్రా 10.40,4.30,7.35,10.30
ఎంక్యూబ్ మాల్ - అత్తాపూర్ 10.45,4.35,7.30,10.35
ఎంజెఆర్ సినీస్క్వేర్ - నారపల్లి 10.30,1.25,4.35,7.25,10.35
ఏషియన్ శాలిని శివాని - దిల్‌సుఖ్‌నగర్ 10.00,1.10,4.20,7.30,10.40
ఏషియన్ సినిమాస్ - బాలానగర్ 10.00,1.10,4.20,7.30,10.40
ఏషియన్ సినిమాస్ - చందానగర్ 10.00,1.10,4.20,7.30,10.40
సినీటౌన్ - మియాపూర్ 10.00,1.10,7.50,11.00
రాఘవేంద్ర - మల్కాజ్‌గిరి 10.00,1.10,7.50,11.00
జిపిఆర్ మాల్ - కూకట్‌పల్లి 10.30,1.25,4.45,7.45,10.45
మూవీటైమ్ - అమీర్‌పేట 1.30,4.30,7.00,10.30
ఎస్.ఎల్.ఎన్ - గచ్చిబౌలి 10.30,2.00,5.00,8.00,10.45
స్కై మాల్ - సనత్‌నగర్ 10.00,7.45,10.30
టివోలి - సికింద్రాబాద్ 10.40,1.30,7.40,10.50
విజయలక్ష్మి - ఎల్.బి.నగర్ 11.00,4.50,7.40,10.40
శివగంగ - దిల్‌సుఖ్‌నగర్ 11.00,2.00,6.00,9.00
షా షహెన్‌షా - చింతల్ 11.15,2.30,6.15,9.30
లక్ష్మీకళ - మూసాపేట్ 9.30pm
మూవీమ్యాక్స్ - మౌలాలి 10.00,2.00,4.20,8.15,11.15
జె.పి.సినిమాస్ - చందానగర్ 10.40,1.45,4.45,7.45,10.45
అపర్ణ సినిమాస్ - నల్లగండ్ల 10.40,1.40,4.30,4.45,7.50,8.10,10.55

వెంకటరమణపద్మావతి - కాచిగూడ 11.00,2.00,6.00,9.00
శ్రీరాములు ఎ/సి - మూసాపేట్ 11.30,2.30,6.30,9.30
తాళ్లూరి కాంప్లెక్స్ - ఇ.సి.ఐ.ఎల్ 11.00,2.15,6.00,9.15
ప్రశాంత్ ఎ/సి - సికింద్రాబాద్ 11.00,2.00,6.00,9.00
సుష్మ 70 ఎ/సి - వనస్థలిపురం 11.15,2.15,6.15,9.15
భుజంగ 70ఎంఎం - జీడిమెట్ల 11.00,2.00,6.00,9.00
సినెప్లెక్స్ సన్‌షైన్ - ఖైరతాబాద్ 11.15,6.15,9.30
శ్రీదేవి 70 - చిలకలగూడ 11.15,2.30,6.00,9.15
శ్రీసాయిరాం 70 - మల్కాజ్‌గిరి 11.15,2.30,6.15,9.30
శ్రీకృష్ణ 70 ఎ/సి - ఉప్పల్ 11.00,2.15,6.00,9.15
సత్యశ్రీ 70 ఎ/సి - అల్వాల్ 11.30,2.30,6.30,9.30
వైజయంతి 70 - నాచారం 11.00,2.00,6.00,9.00
సాయిరంగ 70 - మియాపూర్ 11.00,2.00,6.00,9.00
BR హైటెక్ - మాదాపూర్ 11.00,2.15,6.00,9.15
శ్రీప్రేమ 70 ఎ/సి - తుక్కుగూడ 11.00,2.00,6.00,9.00
సుదర్శన్ 70 - బాలాపూర్ 11.15,2.15,6.15,9.15
స్వప్న 70 ఎ/సి - కాటెదాన్ 11.00,2.00,6.00,9.00
శ్రీరమణ కాంప్లెక్స్ - అంబర్‌పేట 11.00,2.00,6.00,9.00
సంతోష్ 70 - ఇబ్రహీంపట్నం 11.00,2.00,6.00,9.00
గణేష్ 70 ఎ/సి - శంషాబాద్ 11.15,2.15,6.00,9.00
జగదాంబ 70ఎంఎం - ఘట్‌కేసర్ 11.30,2.45,6.30,9.45
ముకుంద్ 70 - మేడ్చల్ 11.00,2.00,6.00,9.00

విన్నర్

నాన్న కలను తనదిగా చేసుకుంది.
అందుకు కష్టాన్ని పెట్టుబడిగా పెట్టింది.
సవాళ్లను స్వీకరించి... రోజుకు మూడు గంటలు బస్సులో ప్రయాణించి... టెన్నిస్ సాధన చేసింది.
ఆర్థిక పరిస్థితులు అవరోధంగా మారినా... పట్టుదలతో నేడు భారత నంబర్ వన్ క్రీడాకారిణిగా ఎదిగింది.
సానియా మీర్జా తరువాత ఈ ఘనత సాధించిన తెలుగు రాష్ట్రాల క్రీడాకారిణిగా చరిత్ర సృష్టించిన 24 ఏళ్ల **యామలపల్లి సహజ** విజయ ప్రస్థానం 'నవ్య'కు ప్రత్యేకం.



సహజ.. నంబర్ వన్

"అమ్మాయిలు కూడా అబ్బాయిల్లానే స్వశక్తితో ఎదిగి, నచ్చిన రంగంలో రాణించాలనేది మా నాన్న భవానీ కుమార్ ఆకాంక్ష. నాన్న ఆశయాలకు అనుగుణంగా ఎదిగి, ఆయనకు మంచి పేరు తేవాలని చిన్నప్పుడే అనుకున్నాను. కానీ నాకేమో కొత్తవారితో మాట్లాడాలన్నా, నలుగురిలోకి వెళ్లాలన్నా బిడియంగా ఉండేది. నాన్న నా నుంచి అవన్నీ దూరం చేసి, నాలో ధైర్యం, ఆత్మవిశ్వాసం నింపారు. ఆయన కష్టం, ప్రోత్సాహమే నన్ను టెన్నిస్‌లో భారత నంబర్ వన్ క్రీడాకారిణిగా తీర్చిదిద్దాయి. నా తొలి కోచ్ నాన్నే. ప్రత్యర్థి, పోటీదారుడు, విమర్శకుడు, దిక్సూచి కూడా ఆయనే. నా ఎదుగుదల కోసం నాన్న చేసిన త్యాగాలు ఎన్నో. మెకానికల్ ఇంజనీరింగ్ చదివిన ఆయన... సరైన ఉద్యోగం దొరక్క తొలినాళ్లలో బస్సు కండక్టర్‌గా చేసేవారు. ఆ పని చేస్తూనే ఎంటెక్, ఎంసీఏ పూర్తి చేసి సాఫ్ట్‌వేర్ ఉద్యోగంలో చేరేందుకు హైదరాబాద్‌కు వచ్చారు. అప్పట్లో సాఫ్ట్‌వేర్ ఉద్యోగులకు ఇప్పుడున్నంత జీతాలు లేవు. దిల్‌సుఖ్‌నగర్‌లోని ఒక చిన్న ఇంట్లో అద్దెకు ఉండేవాళ్లం. మా స్వస్థలం ఖమ్మం. నేను స్కూల్లో సరదాగా ఆటలు ఆడేదాన్ని. నాలోని ప్రతిభ గమనించిన మా నాన్న నన్ను మంచి క్రీడాకారిణిగా తయారు చేయాలనుకున్నారు.

పాత రాకెట్‌తో మొదలై...

ఒక రోజు మా నాన్న నన్ను సరూర్‌నగర్ స్టేడియంకు తీసుకెళ్లారు. లోపలికి వెళ్లగానే టెన్నిస్ కోర్టు కనిపించింది. టెన్నిస్ రాకెట్, బంతులు నన్ను ఆకర్షించాయి. ఆట నేర్చుకోవాలనుకున్నా. నాన్నకు చెప్పాను. కొత్త టెన్నిస్ రాకెట్ కొనడానికి ఆయన దగ్గర డబ్బులు లేవు. దాంతో ఐదొందల రూపాయలకు పాత రాకెట్ ఒకటి కొని నాకు ఇచ్చారు. దాంతోనే సాధన మొదలుపెట్టా. అక్కడ టెన్నిస్ కోర్టు ఉంది కానీ కోచ్ లేదు. యూట్యూబ్‌లో వీడియోలు చూసి, నాన్న నేర్చుకొని నాకు నేర్పేవారు. అలా నేర్చుకుని స్థానికంగా జరిగే పోటీల్లో పాల్గొని కొన్ని కప్‌లు కూడా గెలిచా. జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో రాణించాలంటే ఈ శిక్షణ సరిపోదు. దాంతో సికింద్రాబాద్ 'సిన్నెట్ టెన్నిస్ అకాడమీ'కి వెళ్లాం. కానీ ఫీజు చాలా ఉంది. అంత మేము కట్టలేమని చెబితే, కోచ్‌లు ప్రహ్లాద్ కుమార్ జైన్, రవిచంద్ర... నా ఆట చూసి నాకు ఉచితంగా శిక్షణ ఇచ్చేందుకు అంగీకరించారు. అలా నా ప్రొఫెషనల్ టెన్నిస్ కెరీర్ ప్రారంభమైంది.

మూడు గంటలు బస్సులోనే...

శిక్షణ కోసం రోజూ మూడు గంటలు బస్సులో ప్రయాణించాల్సి వచ్చేది. ఉదయం ఐదున్నరకు ఇంటి దగ్గర బయలుదేరి నిజాం కాలేజీకి వెళ్లేదాన్ని. అక్కడ భాస్కర్‌రెడ్డి సార్ దగ్గర ఫిట్‌నెస్ శిక్షణ ఇచ్చేవారు. అది అవ్వగానే సికింద్రాబాద్‌లోని అకాడమీకి వచ్చి, మూడు గంటల పాటు టెన్నిస్ సాధన ఉండేది. మళ్లీ బస్సులోనే ఇంటికి వచ్చి, కొంచెం తిని కళాశాలకు వెళ్లేదాన్ని. స్నేహితుల నోట్స్ తీసుకుని ఉదయం జరిగిన పాఠాలు రాసుకొనేదాన్ని. సాయంత్రం బస్సు ఎక్కాక సీట్లు దొరికేవి కాదు. ఒకవేళ సీటు దొరికితే అలసటతో నిద్ర పట్టేసేది. అలా మా స్టాప్ దాటి హయత్‌నగర్ వరకు వెళ్లిపోయిన సందర్భాలు ఉన్నాయి. ఇవన్నీ నాతో కావడం లేదని ఇంట్లో ఏడ్చేశాను. దాంతో నాన్న తన ఉద్యోగం మానేశారు. నా శిక్షణ సమయాలకు అనుగుణంగా ఒక స్కూల్లో టీచర్‌గా చేరారు.

అదే పెద్ద మలుపు...

నా కఠోర సాధన, శ్రమ ఫలితంగా 2015లో రాష్ట్ర, 2016లో జాతీయ జూనియర్ స్థాయి పోటీల్లో విజేతగా నిలిచా. అదే ఏడాది విజయవాడలో జరిగిన ఏఐటీఏ 50కె టోర్నీ ఓపెన్ కేటగిరీలో 15 ఏళ్ల వయసులోనే టైటిల్ కైవసం చేసుకున్నా. ఇక అక్కడ నుంచి వయసుతో సంబంధం లేకుండా జూనియర్ కాకుండా సీనియర్ విభాగంలోనే ఎక్కువగా ఆడడం ప్రారంభించా. మరోవైపు ఇంటర్మీడియేట్ పూర్తయింది. జాతీయ స్థాయి పోటీల్లోనూ సత్తా చాటుతున్నా. ఇక్కడ నుంచి మరో మెట్టు ఎక్కాలంటే ఏం చేయాలనే ఆలోచన మొదలైంది. అమెరికాలోని కొన్ని విశ్వవిద్యాలయాలు ఉచిత విద్యతో పాటు టెన్నిస్‌లో మంచి శిక్షణ కూడా ఇస్తాయని తెలిసింది. టెక్సాస్‌లోని శామ్ హూస్టన్ యూనివర్సిటీని సంప్రతించాం. వీసా దరఖాస్తుకు కావల్సినంత డబ్బు మా దగ్గర లేదు. నాన్న స్నేహితులు సుబ్రహ్మణ్యం, నీరజ్ కేడియా, మా బంధువులు కొందరు సాయం చేశారు. అందులో సీటు లభించాలంటే అంతర్జాతీయ పోటీలు ఆడిన అనుభవం ఉండాలి. దాని కోసం అదే నెలలో రెండు టోర్నీల్లో ఆడా. ఒక టోర్నీలో క్వార్టర్స్ వరకు వెళ్లా. రెండుసార్లు తిరస్కరణ తరువాత వీసా లభించింది. అప్పటివరకు ఇంట్లోవాళ్లను వదిలి ఎక్కడికీ వెళ్లలేదు. అలాంటిది వేరే దేశం వెళ్లాలంటే ధైర్యం చాల్లేదు. మా అమ్మ సుప్రియ నన్ను ప్రోత్సహించింది. కోచ్ ప్రహ్లాద్ సార్ కిట్ కొనిచ్చారు. అలా తొలిసారి విమానం ఎక్కాను.

అదే లోకం...

అమెరికా వెళ్లాక టెన్నిస్ తప్ప మరో ధ్యాస లేదు. అందరూ మూడు నాలుగు గంటలు సాధన చేస్తే, నేను ఐదారు గంటలు కష్టపడ్డా. నా పట్టుదల చూసి అక్కడున్న కోచ్‌లు నా గురించి ప్రత్యేక శ్రద్ధ తీసుకున్నారు. శిక్షణలో భాగంగా విదేశీ క్రీడాకారిణులతో ఆడడంవల్ల నైపుణ్యం పెరిగింది. శామ్ హూస్టన్ యూనివర్సిటీ తరపున వివిధ పోటీల్లో పాల్గొని 10కి పైగా ట్రోఫీలు నెగ్గా. వరుసగా రెండేళ్లపాటు ఉత్తమ క్రీడాకారిణి అవార్డు సాధించా. గ్రాడ్యుయేషన్ పూర్తి చేసి తిరిగి మన దేశానికి వచ్చా.

ఖర్చు ఏడాదికి కోటి...

అంతర్జాతీయ ర్యాంకింగ్‌ను మెరుగు పర్చుకోవాలన్నా, గ్రాండ్‌స్లామ్ వంటి టోర్నీల్లో పాల్గొనాలన్నా ఏడాదిలో కనీసం 25 టోర్నీల్లో ఆడాలి. ఇందులో నాలుగైదు పెద్ద టోర్నీల్లో గెలవాలి. అప్పుడే ర్యాంకింగ్ మెరుగవుతుంది. ఇందుకోసం ఏడాదికి నా శిక్షణ, విదేశాలకు ప్రయాణ ఖర్చులు, కోచింగ్ సిబ్బందికి కలిపి కోటి రూపాయల వరకు ఖర్చు అవుతుంది. ప్రస్తుతం టెక్‌వేవ్ అనే సాఫ్ట్‌వేర్ సంస్థ కొంతమేర సాయం చేస్తోంది. మిగిలిన వాటికి నాన్న కష్టపడాల్సి వస్తోంది. నా పరిస్థితిని గమనించి, ప్రభుత్వం చేయూతనందిస్తే మరిన్ని టోర్నీల్లో ఆడే అవకాశం ఉంటుంది. ఏదిఏమైనా ప్రపంచ మేటి క్రీడాకారుల్లో ఒకరిగా ఎదిగి నాన్న కల నెరవేర్చాలన్నది నా ఆశయం."

- ఎస్ఎస్‌బి సంజయ్

వారి తరువాత నేనే...

ఇప్పటివరకు నాలుగు ఐటీఎఫ్ టైటిళ్లు సాధించా. అందులో లాస్‌ఏంజెల్స్ ఐటీఎఫ్ టైటిల్‌ను భారత క్రీడాకారిణుల్లో సానియా మీర్జా, కర్మాన్ కౌర్ తర్వాత గెలిచింది నేను మాత్రమే. గత ఏడాది ప్రతిష్టాత్మక బిల్లీ జీన్ కింగ్ కప్ (ఫెడ్ కప్)లో పాల్గొన్న భారత జట్టులో కూడా స్థానం సంపాదించా. ఈ ఏడాది భారత నంబర్ వన్ ర్యాంక్‌ను అందుకున్నా. అంతర్జాతీయ స్థాయిలో 1300కు పైగా ర్యాంక్‌తో మొదలై, కెరీర్ ఉత్తమ 284వ ర్యాంక్‌కు చేరుకున్నా. ఆస్ట్రేలియా, ఫ్రెంచ్, యూఎస్ ఓపెన్ వంటి గ్రాండ్‌స్లామ్‌ల్లో ఆడాలంటే నా ర్యాంక్ 240 దిగువకు రావాలి. వచ్చే నెలలో దుబాయ్‌లో ఒక టోర్నీ ఉంది. అందులో గెలిస్తే జనవరిలో జరిగే ఆస్ట్రేలియన్ ఓపెన్‌కు అర్హత సాధించే అవకాశం ఉంది. ప్రస్తుతం నా దృష్టి అంతా ఆ టోర్నీపైనే.



మిల్లెట్స్‌తో సంపూర్ణ ఆరోగ్యం

- ఆ పంటల సాగుకు రైతులను ప్రోత్సహించాలి
- మిల్లెట్ నెట్‌వర్క్ ఇండియా సభ్యులు


హిమాచల్ ప్రదేశ్‌కు చెందిన పద్మశ్రీఅవార్డు గ్రహీత నేక్‌రాం శర్మను సన్మానిస్తున్న సభ్యులు

జహీరాబాద్, నవంబరు 6 (ఆంధ్రజ్యోతి) : సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ మండలం దిడిగి గ్రామశివారులోని డీడీఎస్-కేవీకే (డెక్కన్ డెవలప్‌మెంట్ సొసైటీ-కృషి విజ్ఞాన కేంద్రం)లో చిరుధాన్యాల చెల్లెళ్ల జాతీయ సదస్సు రెండవ రోజు బుధవారం కూడా కొనసాగింది. పది రాష్ట్రాలకు చెందిన 17 సంస్థల చిరుధాన్యాల చెల్లెళ్లు హాజరై తమ ప్రాంతాల్లో చిరుధాన్యాలసాగు విధానం, మార్కెటింగ్ తదితరాలపై పరస్పరం చర్చించుకున్నారు. రెండవ రోజు నిర్వహించిన సమావేశంలో చిరుధాన్యాల తగ్గుదలకు కారణాలు, సంరక్షణకోసం తీసుకోవలసిన జాగ్రత్తలు, మార్కెట్ వాతవరణంలో మార్పులు తెచ్చే విధానం, చిరుధాన్యాల వినియోగం పెంచేవిధానం, నెట్‌వర్క్ సంస్థల సలహాలు, కేంద్ర ప్రభుత్వానికి చిరుధాన్యాలపై డిక్లరేషన్ తయారుచేసే విధానం తదితరాలపై చర్చించి తీర్మానాలు చేశారు. ఈ సందర్భంగా ఆచార్య ఎన్‌జీరంగా వర్సిటీ రిటైర్డ్ ప్రొఫెసర్ డీన్ డా.విజయ ఖాదర్ మాట్లాడుతూ నిత్యం తీసుకునే ఆహారంలో పోషకలోపాలు ఉన్నాయని, దీన్ని అధిగమించేందుకు పోషక విలువలు మెండుగా ఉన్న చిరుధాన్యాలను ఆహారంగా తీసుకోవాన్నారు. నేటి ఆధునిక పద్ధతులకు అలవాటు పడి బలవర్ధకమైన ఆహారాన్ని మరిచిపోయామన్నారు. పీచుపదార్థాలు, విటమిన్లు పుష్కలంగా లభించే మిల్లెట్స్‌ను తీసుకోవాలన్నారు.

చేజారిపోతున్న చిరుధాన్యాలను కాపాడుకుందాం

మిల్లెట్‌నెట్వర్క్ ఇండియా స్టీరింగ్ కమిటీ సభ్యురాలు సలోమి ఏసుదాసు మట్లాడుతూ చేజారిపోతున్న చిరుధాన్యాలను కాపాడుకోవాల్సిన అవసరం ఉందన్నారు. సామాజిక సంస్థలు ముందుకు వచ్చి ప్రభుత్వ సహకారంతో చిరుధాన్యాల సాగును ముందుకు తీసుకుపోవాలన్నారు. చిరుధాన్యాలతోపాటు పప్పు ధాన్యాలను పండించాలన్నారు. అనంతరం పలువురు మాట్లాడుతూ చిరుధాన్యాల చెల్లెళ్ల సమాఖ్య జాతీయ సదస్సు ఎంతో సంతోషాన్ని ఇచ్చిందన్నారు. ఈ సమావేశంలో ఆయా రాష్ట్రాలకు చెందిన చిరుధాన్యాల చెల్లెళ్లు పాల్గొని వారి వారి ప్రాంతాల్లో సాగు, వినియోగం పెంచేలా చర్చించడ ఎంతో బాగుందన్నారు.

ప్రమాదవశాత్తు నీట మునిగి వ్యక్తి మృతి

టేక్మాల్, నవంబరు6(ఆంధ్రజ్యోతి) : ప్రమాదవశాత్తు వ్యక్తి నీటి మునిగి మృతి చెందాడు. వివరాలు ఇలా ఉన్నాయి. టేక్మాల్ మండలం బర్దిపూర్‌కు చెందిన బంటు విఠల్(60) చేపల వేటకు మంగళవారం గ్రామ శివారులోని చెరువులోకి దిగాడు. విఠల్ కాళ్లకు తీగ చుట్టుకోవడంతో నీటిలో మునిగి మృతిచెందాడు. రాత్రి స్థానికులు మృతదేహానికి వెలికి తీశారు. సమాచారం అందుకున్న పోలీసులు బుధవారం మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం జోగిపేట ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ రాజేష్ తెలిపారు.

నీటి కుంటలో పడి మహిళ..

పాపన్నపేట, నవంబరు 6 (ఆంధ్రజ్యోతి) : దుస్తులు ఉతికేందుకు వెళ్లిన మహిళ నీట మునిగి మృతిచెందిన సంఘటన మండల పరిధిలోని లక్ష్మీనగర్ గ్రామ శివారులో బుధవారం చోటు చేసుకుంది. ఎస్సై శ్రీనివాస్‌గౌడ్ కథనం ప్రకారం పాపన్నపేట గ్రామానికి చెందిన ఉప్పరి భవాని(36) కొన్నేళ్లుగా మండల పరిధిలోని లక్ష్మీనగర్‌లో భర్త విఠల్‌తో కలసి కూలీ పనులు చేస్తూ అక్కడే నివాసం ఉంటుంది. ఆమె ఈ నెల 4న గ్రామ శివారులోని కొత్తకుంట వద్దకు దుస్తులు ఉతికేందుకు వెళ్లి ప్రమాదవశాత్తు అందులో పడి మృతి చెందింది. అయితే భవాని అప్పుడప్పుడు గాంధీ ఆస్పత్రికి వెళ్లి అక్కడే ఉండి మందులు తీసుకొని వచ్చేది. ఇప్పుడు కూడా వెళ్లిందేమోనని భావించిన కుటుంబ సభ్యులు మిన్నకుండిపోయారు. బుధవారం కుంటలో మృతదేహం కనిపించకపోవడంతో స్థానికులు పోలీసులకు సమాచారం అందించారు. ఎస్సై శ్రీనివాస్‌గౌడ్ ఘటనా స్థలానికి చేరుకుని స్థానికుల సహాయంతో మృతదేహాన్ని వెలికి తీశారు. మృతురాలి అన్న నర్సింహులు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ తెలిపారు.

రూ. 60 లక్షల వార్షిక వేతనంతో
గీతం విద్యార్థినికి ఉద్యోగం

- కొనసాగుతున్న ప్రాంగణ నియామకాలు
- మరొకరికి రూ.51 లక్షల వార్షిక వేతనం..



అనూష, సమీనా

పటాన్‌చెరు రూరల్, నవంబరు 6 (ఆంధ్రజ్యోతి) : గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం 2024-25 విద్యా సంవత్సరానికి ప్రాంగణ నియామకాల్లో మరోసారి సత్తా చాటింది. బీటెక్ కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజనీరింగ్ విద్యార్థిని యర్రం అనూష అట్లాసియన్‌లో రూ.60 లక్షల వార్షిక వేతనంతో సాఫ్ట్‌వేర్ డెవలపర్ ఉద్యోగానికి ఎంపికైంది. అంతేగాక, తోటి విద్యార్థి కొర్రపాటి సమీనాతో కలిసి ఆమె మైక్రోసాఫ్ట్‌లోనూ రూ.51లక్షల వార్షిక వేతనంతో సాఫ్ట్‌వేర్ డెవలపర్ కొలువుకు ఎంపికైంది. సిలికాన్ ల్యాబ్ గీతం విద్యార్థి ఒకరిని రూ.22 లక్షల వార్షిక వేతనానికి ఎంపిక చేయగా, పెగా సిస్టమ్స్ ఏడుగురు విద్యార్థులకు రూ.15.48 లక్షలు, డెలివరూ ముగ్గురికి రూ.12.07 లక్షలు, ఒరాకిల్ ఐదుగురికి రూ.10 లక్షలు, రిలయన్స్ జియో బీపీ ఒక విద్యార్థికి రూ.9 లక్షలు, డెలాయిట్ పీపీవో ఐదుగురికి రూ.8.64 లక్షలు, ఏషియన్ పెయింట్స్ ముగ్గురికి రూ.8.5 లక్షలు, ఐసీఐసీఐ బ్యాంక్ 14 మందికి రూ.8.29 లక్షలు, నౌకరీ.కామ్ ఒక్కరికి రూ.7 లక్షలు, పీజీఎస్ ముగ్గురు విద్యార్థులకు రూ.8 లక్షలు, కీలూప్ ఆరుగురికి రూ.7.2 లక్షలు, వయాప్లస్ ఐదుగురికి రూ.7 లక్షలు, హెచ్ అండ్ ఆర్ బ్లాక్ నలుగురుకి రూ.5.27 లక్షలు, మ్యూసిగ్మా 17మందికి రూ.5 లక్షలు, ఈవై జీడీఎస్ 49 మందికి రూ.4.83 లక్షలు, యాక్సెంచర్ 92 మందికి రూ.4.5 లక్షలు, టెక్ మహీంద్రా 85 మంది విద్యార్థులను రూ.4 లక్షల వార్షిక వేతనానికి ఎంపిక చేశాయి. దీనిపై కెరీర్ గైడెన్స్ సెంటర్ డైరెక్టర్ డాక్టర్ మమతారెడ్డి మాట్లాడుతూ విజయవంతమైన కెరీర్ కోసం విద్యార్థులను సిద్ధం చేయడంలో గీతం ముందుందన్నారు.

జీఎన్ సాయిబాబా జీవితమే పోరాటం

- ఉపా చట్టం రద్దుకు పోరాడడమే నిజమైన నివాళి
- సీపీఐ జాతీయ కార్యవర్గ సభ్యుడు చాడ వెంకటరెడ్డి



సంస్మరణ సభలో మాట్లాడుతున్న సీపీఐ జాతీయ కార్యవర్గ సభ్యుడు చాడ వెంకటరెడ్డి

హుస్నాబాద్, నవంబరు 6 (ఆంధ్రజ్యోతి) : దివంగత ప్రొఫెసర్ జీఎన్ సాయిబాబా జీవితమే పోరాటమని సీపీఐ జాతీయ కార్యవర్గ సభ్యుడు చాడ వెంకటరెడ్డి, వీక్షణం ఎడిటర్ ఎన్.వేణుగోపాల్ అన్నారు. బుధవారం హుస్నాబాద్ పట్టణంలో నియోజకవర్గ జేఏసీ ఆధ్వర్యంలో జరిగిన సాయిబాబా సంస్మరణ సభలో వారు పాల్గొని మాట్లాడారు. సాయిబాబా 57 ఏండ్ల జీవితంలో 37 ఏండ్ల పాటు అనేక ఐక్య సంఘాలు నిర్మించారని, అంతర్జాతీయంగా భారత ప్రజాఉద్యమాలకు మద్దతు కూడగట్టారన్నారు. ఆయన ఆంధ్రలో పుట్టినప్పటికీ తెలంగాణ కోసం కొట్లాడారన్నారు. దుర్మార్గమైన ఉపా చట్టాన్ని రద్దు చేసి పెట్టిన కేసులు ఎత్తివేయాలని ఆయన ఆకాంక్షించారని, దాని కోసం పోరాడటమే ఆయనకు మనమిచ్చే నిజమైన నివాళి అన్నారు. సాయిబాబా ఆశయాలను పునికి పుచ్చుకోవాలన్నారు. కార్యక్రమంలో నియోజకవర్గ జేఏసీ కన్వీనర్ కవ్వ లక్ష్మారెడ్డి, కో కన్వీనర్లు మేకల వీరన్నయాదవ్, డ్యాగల సారయ్య, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ కేడం లింగమూర్తి, నిర్బంధ వ్యతిరేక కమిటీ కోకన్వీనర్ రవిచందర్, లింగారెడ్డి, పౌరహక్కుల సంఘం నాయకులు పాల్గొన్నారు.

బైక్ అదుపుతప్పి యువకుడు మృతి

వర్గల్, నవంబరు 6 (ఆంధ్రజ్యోతి) : బైక్ అదుపు తప్పి చెట్టుకు ఢీ కొట్టడంతో యువకుడు మృతిచెందాడు. గౌరారం ఎస్ఐ కరుణాకర్‌రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం మండల పరిధిలోని గోవిందాపూర్ గ్రామానికి చెందిన యావపురం కిషన్‌గౌడ్(35) రంగారెడ్డి జిల్లా తుర్కపల్లిలోని ఓ ప్రైవేటు కంపెనీలో సెక్యూరిటీ గార్డుగా పనిచేస్తున్నాడు. రోజు మాదిరిగానే మంగళవారం మధ్యాహ్నం డ్యూటీకి వెళ్లి రాత్రి 1 గంటలకు తిరిగి వస్తుండగా తునికిఖాల్సా సమీపంలో రాగానే బైక్ అదుపుతప్పి చెట్టుకు ఢీ కొట్టాడు. దీంతో తీవ్ర గాయాలైన అతడు అక్కడికక్కడే మృతి చెందాడు. మృతుడి సోదరుడు మల్లేష్‌గౌడ్ ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

చోరీ కేసుల్లో ఇద్దరికి మూడేళ్ల జైలు

వర్గల్, నవంబరు 6 (ఆంధ్రజ్యోతి) : దొంగతనాల కేసులో ఇద్దరికి గజ్వేల్ న్యాయస్థానం మూడేళ్ల జైలు శిక్ష విధించింది. దీనికి సంబంధించిన వివరాలను బుధవారం గౌరారం ఎస్ఐ కరుణాకర్ రెడ్డి వెల్లడించారు. సంగారెడ్డి జిల్లా సిర్గాపూర్ మండలం వాసర గ్రామానికి చెందిన జాదవ్ జైరామ్, రాథోడ్ ఆరు నెలల క్రితం వర్గల్ మండల పరిధిలోని గోవిందాపూర్, వేలూర్ గ్రామాల్లో వరుస దొంగతనాలకు పాల్పడ్డారు. టెక్నాలజీ సాయంతో పోలీసులు వారిని అరెస్టు చోరీ సొమ్మును రికవరీ చేసి రిమాండ్‌కు తరలించారు. విచారణలో 7 కేసులలో నేరం రుజువైనందున గజ్వేల్ అదనపు ప్రథమ శ్రేణి న్యాయమూర్తి ప్రియాంక వారికి మూడు సంవత్సరాల జైలు శిక్ష విధించినట్లు ఎస్ఐ తెలిపారు.

రెండో రోజు మెదక్ జిల్లా జట్టు విజయం

● అంతర్ జిల్లా క్రికెట్ టోర్నమెంట్

కొండాపూర్, నవంబరు 6(ఆంధ్రజ్యోతి): హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో కొండాపూర్ మండలం సీ.హెచ్.కోనాపూర్‌లో అండర్-23 అంతర్ జిల్లా క్రికెట్ టోర్నమెంట్ మూడో రోజు కొనసాగింది. స్థానిక ఎం.ఏ క్రికెట్ గ్రౌండ్‌లో తొలుత మెదక్ జిల్లా, కరీంనగర్ జిల్లా జట్లు తలపడ్డాయి. మొదట బ్యాటింగ్ చేసిన కరీంనగర్ జట్టు 39.3 ఓవర్లలో 235 పరుగులకు ఆలౌట్ అయింది. తదుపరి మెదక్ జిల్లా జట్టు 36.2 ఓవర్లలో 240 పరుగులు చేసి విజయం సాధించింది. అనంతరం నిజామాబాద్ వర్సెస్ నల్గొండ జిల్లా జట్లు తలపడ్డాయి. మొదట బ్యాటింగ్ చేసిన నల్గొండ జట్టు 36.2 ఓవర్లలో 160 పరుగులు చేసి ఆలౌట్ అయింది. తర్వాత బ్యాటింగ్ చేసిన నిజామాబాద్ జట్టు 41 ఓవర్లలో 148 పరుగులు మాత్రమే చేసి ఆలౌట్ అయింది. దీంతో 12 పరుగుల తేడాతో నల్గొండ జిల్లా జట్టు విజయం సాధించి సెమీ ఫైనల్‌కు చేరింది. కాగా ఈ నెల 8 వ తేదీన నిజామాబాద్- అదిలాబాద్, రెండవ సెమీ ఫైనల్‌లో ఖమ్మం జిల్లా-నల్గొండ జిల్లా జట్ల మధ్య మ్యాచ్ జరగనుంది.

సాఫ్ట్ బాల్ రాష్ట్ర స్థాయి పోటీలకు కేజీబీవీ విద్యార్థుల ఎంపిక

వెల్దుర్తి, నవంబరు 6 (ఆంధ్రజ్యోతి): అండర్-14 విభాగంలో, అండర్-17విభాగంలో నివేదిత, శ్రావణి, మనీషాలు జిల్లా స్థాయి సాఫ్ట్ బాల్ పోటీల్లో వెల్దుర్తి కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాల విద్యార్థినులు ప్రతిభ కనబరిచి రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైనట్లు బుధవారం ఎస్‌వో ఫాతిమా పేర్కొన్నారు.

వృద్ధులు, మహిళల హక్కులు పరిరక్షించాలి

రామాయంపేట, నవంబరు 6(ఆంధ్రజ్యోతి): సమాజంలో మానసిక వికలాంగులు, మహిళలు, వృద్ధుల హక్కులను ప్రతి ఒక్కరు పరిరక్షించాల్సిన అవసరం ఉందని రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి,జిల్లా సబ్ జడ్జి జితేందర్ అన్నారు. బుధవారం రామాయంపేట ఎంపీపీ కార్యాలయంలో లీగల్ లిటరసీ క్యాంపు నిర్వహించారు. కార్యక్రమంలో ఎస్ఐ బాలరాజ్, ఎంపీడీవో సజాలుద్దీన్, కార్మిక శాఖ అధికారి రాజు ఉన్నారు.

బాలల హక్కు చట్టాలపై అవగాహన

నిజాంపేట, నవంబరు 6 (ఆంధ్రజ్యోతి):: బాలల హక్కులు, లైంగిక వేధింపులు, బాలల పరిరక్షణ చట్టాలపై ప్రతి విద్యార్థి పూర్తిగా అవగాహన పెంచుకోవాలని ఎస్‌ఏసీజీ జాతీయ సభ్యురాలు స్వర్ణలత దాసరి పేర్కొన్నారు. మండల కేంద్రంలో విజన్ సంస్థ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన బాలల హక్కులపై జిల్లా పరిషత్ పాఠశాలలో విద్యార్థులచే ప్రదర్శన ద్వారా శిక్షణ కల్పించారు.

ముర్రు పాలు పిల్లలకు శ్రేష్టమైనవి

చిన్న శంకరంపేట, నవంబరు 6 (ఆంధ్రజ్యోతి) : ముర్రు పాలు పిల్లలకు శ్రేష్టమైనవి ఐసీడీఎస్ సూపర్‌వైజర్ అంజమ్మ, మిషన్ శక్తి స్పెషలిస్టు నాగయణి అన్నారు. బేటీ పడావో బేటీ బచావో కార్యక్రమంలో భాగంగా బుధవారం చందంపేట అంగన్‌వాడీ కేంద్రంలో పోషక విలువలపై బాలింతలు, గర్భిణులకు అవగాహన కల్పించారు.

ఉత్తమ ఫలితాలకు కృషి చేయాలి

హత్నూర, నవంబరు 6(ఆంధ్రజ్యోతి): మండల కేంద్రమైన హత్నూర కేజీబీవీ, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలను జిల్లా విద్యాశాఖ అధికారి వెంకటేశ్వర్లు బుధవారం ఆకస్మిక తనిఖీ చేశారు. అదేవిధంగా జడ్పీహెచ్ఎస్, కేజీబీవీలలో పదోతరగతిలో ఉన్నత ఫలితాలు సాధించాలని సూచించారు.

మంగల్‌పేట్‌లో ఘనంగా నవచండీ యాగం

నారాయణఖేడ్, నవంబరు 6(ఆంధ్రజ్యోతి):కోటి జన్మల పుణ్యఫలమే మానవ జన్మ అని రాంపూర్ ఆశ్రమ పీఠాధిపతి మాధవానంద సరస్వతీ స్వామి అన్నారు. బుధవారం నారాయణఖేడ్‌జంట గ్రామమైన మంగల్‌పేట దుర్గామాత ఆలయ ప్రాంగణంలో లలితా వైభవం ట్రస్టు వ్యవస్థాపకులు మోహన్‌జోషి ఆధ్వర్యంలో నిర్వహించిన నవచండీ యాగం, రాజరాజేశ్వర కల్యాణంలో ఆయన పాల్గొని భక్తులకు అనుగ్రహ భాషణం చేశారు. ఆయా పూజా కార్యక్రమాల్లో ఎమ్మెల్యే పట్లోళ్ల సంజీవరెడ్డి, ఆయన సతీమణి అనుపమ్మారెడ్డిలు, మాజీ ఎమ్మెల్యే భూపాల్‌రెడ్డి, మాజీ ఎంపీటీసీ సుధాకర్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు. అంతకుముందు రాంపూర్ ఆశ్రమ పీఠాధిపతి మాదవానందసరస్వతీస్వామి దుర్గామాత ఆలయంలో పూజలు చేశారు.

వృథాగా డంపు యార్డులు

● గ్రామాల్లో పారిశుధ్యం అస్తవ్యస్తం ● అటకెక్కిన తడిపొడి చెత్త సేకరణ ● పట్టించుకోని అధికారులు



కంది శివారులోని రిజిస్ట్రేషన్ కార్యాలయం పక్కన టన్నుల కొద్ది పేరుకుపోయిన చెత్త, ప్లాస్టిక్ కవర్లు

గ్రామ పంచాయతీల్లో ఏర్పాటు చేసిన డంపింగ్ యార్డుల లక్ష్యం నీరుగారిపోతున్నది. గ్రామాల్లో పారిశుధ్య పరిస్థితి అస్తవ్యస్తంగా తయారైంది. రూ.లక్షలు ఖర్చు చేసి డంపింగ్ యార్డులు నిర్మించినా ప్రస్తుతం అవి నిరుపయోగంగానే ఉండడం గమనార్హం. తడి, పొడి చెత్తను వేరు చేయకుండా యథేచ్ఛగా పారవేస్తున్నారు. సంగారెడ్డి జిల్లాలోని కంది మండలకేంద్రంతో పాటు మెదక్ జిల్లాలోని టేక్మాల్ మండలంలో పలు డంపింగ్‌యార్డు నేటికీ వృథాగానే పడి ఉండడం అధికారుల పనితీరుకు అద్దం పడుతోంది.

కంది, నవంబరు 6 (ఆంధ్రజ్యోతి) : సంగారెడ్డి జిల్లా కేంద్రానికి కేవలం మూడు కిలోమీటర్ల దూరంలో ఉన్న మండల కేంద్రమైన కంది శివారులో గల జిల్లా రిజిస్ట్రేషన్ కార్యాలయం చుట్టూ టన్నుల కొద్ది చెత్త పేరుకుపోయినా పట్టించుకునే నాథుడే కరువయ్యాడు. తడి-పొడి చెత్తను సేకరించి డంపు యార్డులలో వేరుచేసి ఎరువులు తయారు చేయాలని గతంలో చెప్పిన మాటలు అటకెక్కాయి. కందిలోని ఇళ్లు, హోటళ్లు, దాబాలు, ఫంక్షన్‌హాళ్ల నుంచి సేకరించిన చెత్తను తీసుకెళ్లి గ్రామ శివారులోని రిజిస్ట్రేషన్ కార్యాలయం పక్కన ఉన్న అసైన్డ్ భూమిలో ఇష్టారీతిన పారబోస్తున్నారు. అంతేగాక హోటళ్లు, దాబాలలో మిగిలిన ఆహార వ్యర్థాలను డంపుయార్డు పక్కనే పారపోస్తుండటంతో పరిసరాలన్నీ దుర్గంధంతో కంపుకొడుతున్నాయి. కనీసం బ్లీచింగ్ పౌడర్ కూడా చల్లగా పోవడంతో దోమలు విజృంభిస్తున్నాయి. ఉన్నతాధికారులు క్షేత్రస్థాయిలో పర్యటించకపోవడమే ఇందుకు కారణమని గ్రామస్థులు ఆరోపిస్తున్నారు.



నిరుపయోగంగా కంది డంపుయార్డు

అసైన్డ్‌భూమిలో చెత్త..

కంది గ్రామంలో సేకరించిన చెత్తను ఇప్పటికీ కంది శివారులోని రిజిస్ట్రేషన్ కార్యాలయం పక్కన ఉన్న అసైన్డ్ భూమిలో పారబోస్తున్నారు. ఆ చెత్తంతా ప్లాస్టిక్ కవర్లతో నిండి ఓ గుట్టను తలపిస్తున్నది. ఇలా పేరుకుపోయిన చెత్తను నెల రోజులకోసారి తగలబెడుతున్నారు. దీంతో భరించరాని దుర్వాసన, పొగతో క్రయ విక్రయదారులు సతమతమవుతున్నారు. అసైన్డ్‌భూమి పక్కనే, రిజిస్ట్రేషన్ కార్యాలయంతో పాటు మైనార్టీ గురుకుల పాఠశాల కూడా ఉన్నది. పాఠశాల ఉపాధ్యాయులు కూడా విద్యార్థుల ఇబ్బందులు పడుతున్నారని చెత్తను ఇక్కడ పారబోయవద్దని పలుమార్లు ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేసినా లేకపోయింది.

ఒక్క రోజూ చెత్త వేయలే..

నాలుగేళ్ల క్రితం దాదాపు రూ. 2.50 లక్షలతో నిర్మించిన డంపుయార్డు ఇప్పుడు నిరుపయోగంగా మారింది. ఇప్పటివరకు ఒక్కరోజు కూడా చెత్తను ఉపయోగించి ఎరువును తయారు చేసిన దాఖలాలు లేకపోగా, డంపుయార్డు చుట్టూ చెత్తాచెదారం, పిచ్చి మొక్కలతో నిండి వీధి కుక్కలకు అడ్డాగా మారింది. ప్లాస్టిక్‌ను వేరుచేసి విక్రయించవచ్చని, ఆహారవ్యర్థాలతో ఎరువులు తయారు చేయవచ్చని ఉన్నతాధికారులు పంచాయతీ అధికారులకు శిక్షణ ఇచ్చినప్పటికీ ఈ విషయంలో కంది పంచాయతీ అధికారులు విఫలయ్యారనే చెప్పవచ్చు.

డంపింగ్ యార్డుల ఏర్పాటు లక్ష్యానికి తూట్లు!

టేక్మాల్ నవంబర్ 6 (ఆంధ్రజ్యోతి): టేక్మాల్ మండలంలోని అన్ని గ్రామ పంచాయతీల్లో డంపింగ్ యార్డులను ఏర్పాటు చేశారు. చాలా యార్డుల్లో తడి,పొడి చెత్తను వేర్వేరుగా కాకుండా ఇష్టారీతిగా పడేయడంతో డంపింగ్ యార్డులు ఏర్పాటు చేసుకున్న లక్ష్యం నీరుగారిపోతున్నది. పర్యవేక్షణ లోపం చెత్తను సేకరించేందుకు ప్రతీ గ్రామ పంచాయతీకి ట్రాక్టర్లను, చెత్త రిక్షాలను కేటాయించారు. ఇందుకు సిబ్బందిని సైతం నియమించారు. సిబ్బంది తడి, పొడి చెత్తను వేర్వేరుగా సేకరించాలి. కానీ రెండు కలిపి ట్రాక్టర్‌లో పడేస్తున్నారు. దాన్ని డంపింగ్ యార్డులో అలాగే గ్రామ శివారుల్లోని కుంటలో, చెరువుల్లో, ఖాళీ ప్రదేశాల్లో పడేస్తున్నారు. దీంతో చెరువుల్లోని నీరు కలుషితమై పశువులు అనారోగ్యానికి గురవుతున్నాయి. పర్యవేక్షణ లోపమే కారణమని మండల ప్రజలు ఆరోపిస్తున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు క్షేత్రస్థాయిలో తనిఖీలు చేపట్టి చెరువులు కుంటల్లో చెత్తను పడేయకుండా చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.



పల్వంచలో వృథాగా డంపింగ్‌యార్డు

సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండాలి

● సీనియర్ సిటిజన్లకు అవగాహన

మెదక్ అర్బన్, నవంబరు 6(ఆంధ్రజ్యోతి): సైబర్ నేరాలపై ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలని జిల్లా అదనపు ఎస్పీ మహేందర్ సూచించారు. బుధవారం స్థానిక విశ్రాంత ఉద్యోగులు భవనంలో ఏర్పాటు చేసిన అవగాహన సదస్సుకు ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. సీనియర్ సిటిజన్లు కాలక్షేపానికి సోషల్ మీడియాను ఆశ్రయిస్తుండగా, ఈ బలహీనతనే సైబర్ నేరగాళ్లు అవకాశంగా చేసుకొని సైబర నేరాలకు పాల్పడుతున్నారన్నారు. సైబర్ జాగృక్తా దివాస్‌లో భాగంగా అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు. కార్యక్రమంలో సైబర్ సెక్యూరిటీ డీఎస్పీ సుభాష్‌చంద్రబోస్, మెదక్ డీఎస్పీ ప్రసన్న కుమార్, సీఐ నాగరాజు, రిటైర్డ్ ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు జగదీష్‌చంద్రా, రిటైర్డ్ ఉద్యోగులు ఉన్నారు.



మెదక్ అర్బన్: అవగాహన సదస్సులో మాట్లాడుతున్న జిల్లా అదనపు ఎస్పీ మహేందర్

నేరాల నివారణకు అవగాహనే మార్గం

సంగారెడ్డి క్రైం, నవంబరు 6 (ఆంధ్రజ్యోతి): సైబర్ నేరాల నివారణకు అవగాహన ఒక్కటే మార్గమని సైబర్ విభాగం డీఎస్పీ వేణుగోపాల్‌రెడ్డి అన్నారు. సైబర్ జాగురూక్తా దివాస్ ను పురస్కరించుకొని స్థానిక టీఎన్జీవో భవన్‌లో బుధవారం నిర్వహించిన జాగరూక్ సీనియర్ సిటిజెన్ కార్యక్రమంలో డిజిటల్ అరెస్ట్, ఇన్వెస్ట్మెంట్ ఫ్రాడ్స్, ఇంపర్సొనేషన్ వంటి అంశాలపై సీనియర్ సిటిజన్లకు సైబర్ నేరాలపై ఆయన అవగాహన కల్పించారు. సైబర్ మోసాలకు గురి అయినట్లయితే వెంటనే 1930కు ఫిర్యాదు చేయాలన్నారు. కార్యక్రమంలో ఐటీ సెల్ ఇన్‌స్పెక్టర్ నగేష్, టెక్నికల్ సపోర్ట్ పర్సన్ రాజలింగం, సంగారెడ్డి పట్టణ ఎస్ఐ నర్సింహులు ఐటీసెల్ సిబ్బంది, సీనియర్ సిటిజన్లు పాల్గొన్నారు.

● తూప్రాన్/వెల్దుర్తి/రేగోడు, నవంబరు 6 (ఆంధ్రజ్యోతి): తూప్రాన్‌లోని విశ్రాంత ఉద్యోగుల సంఘ భవనంలో రిటైర్డ్ ఉద్యోగులు, సీనియర్ సిటిజన్‌లకు సైబర్ నేరాలపై డీఎస్పీ వెంకట్‌రెడ్డి అవగాహన కల్పించారు.అదేవిధంగా వెల్దుర్తి మండ లంలోని ఉప్పులింగాపూర్ గ్రామంలో ఏఎస్ఐ సాదాత్ మియా, రేగోడులోని గాంధీచౌక్ వద్ద ఎస్ఐ పోచయ్య సైబర్‌నేరాలపై అవగాహన కల్పించారు.



సంగారెడ్డిలో హెల్మెట్ పంపిణీ అనంతరం జెండా ఊపి ర్యాలీని ప్రారంభిస్తున్న కూనవేణు, డా.కృష్ణమూర్తి

హెల్మెట్ ధరించి ప్రాణాలు కాపాడుకోండి

సంగారెడ్డి అర్బన్, నవంబరు 6(ఆంధ్రజ్యోతి): హెల్మెట్ ధరించి ప్రతి ఒక్కరు ప్రాణాలు కాపాడుకోవాలని హోప్ న్యూరో అండ్ కార్డియాక్ హాస్పిటల్ ఎం.డీ. డా.కృష్ణమూర్తి కోరారు. సంగారెడ్డిలోని మున్సిపల్ కార్యాలయంలో సుమారు 250 మంది మున్సిపల్ కార్మికులకు హోప్ ఆస్పత్రి, యువజన సంఘాలసమితి సంయుక్తంగా బుధవారం ఉచితంగా హెల్మెట్లు పంపిణీ చేశారు. అనంతరం బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో యువజన సంఘాల సమితి రాష్ట్ర అధ్యక్షుడు కూన వేణుగోపాలకృష్ణ మున్సిపల్ డీఈ ఇంతియాజ్, హోప్ ఆస్పత్రి యాజమాన్యం, కార్మికులు పాల్గొన్నారు.

తాళం వేసిన 8 ఇళ్లలో చోరీ

వెల్దుర్తి, నవంబరు6(ఆంధ్రజ్యోతి): వెల్దుర్తి మండల పరిధిలోని ఉప్పులింగాపూర్ గ్రామంలోని మంగళవారం రాత్రి తాళం వేసిన ఎనిమిది ఇళ్లలో దొంగలు చోరీకి పాల్పడ్డారు. పోలీసులు, గ్రామస్థులు తెలిపిన వివరాల ప్రకారం... ఉప్పులింగాపూర్ గ్రామానికి చెందిన సట్టి వినోద ఇంట్లో రూ.50వేల నగదు, 35 దులాల వెండి పట్టీలు, చాకలి నర్సింలు ఇంట్లో రెండున్నర తులాల బంగారపు నగలు, రూ. లక్షా 50వేల నగదు, సట్టిపెద్ద పోచయ్య ఇంట్లో నుంచి రెండు తులాల బంగారం అభరణాలు, 17 తులాల వెండి పట్టీలు, రూ. 50వేల నగదు, కుంట్ల ముత్యాలు ఇంట్లో 5తులాల వెండి చెక్కుడి గుత్తి, అరతులం బంగారంను దొంగలు ఎత్తుకెళ్లారు. అలాగే మరికొన్ని ఇళ్లలో చోరీకి పాల్పడి ఇళ్లముందున్న బైక్‌ల నుంచి పెట్రోల్‌ను దొంగిలించి బీభత్సం సృష్టించారు. పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేపట్టారు.

దళారులను నమ్మి మోసపోవద్దు

● నర్సాపూర్ ఎమ్మెల్యే సునీతారెడ్డి

కొల్చారం, నవంబరు 6 (ఆంధ్రజ్యోతి): దళారులను నమ్మి రైతులు మోసపోవద్దని ఎమ్మెల్యే సునీతా లక్ష్మారెడ్డి తెలిపారు. బుధవారం కొల్చారం మండల పరిధిలోని రాంపూర్ గ్రామంలో ఐకేపీ కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు.

● తూప్రాన్/మాసాయిపేట, నవంబరు 6 (ఆంధ్రజ్యోతి): ధాన్యం కొనుగోళ్లు త్వరగా పూర్తి చేయాలని తూప్రాన్ ఆర్డీవో జయచంద్రారెడ్డి సూచించారు. బుధవారం తూప్రాన్ మండలంలో రావెల్లి, వెంకటరత్నాపూర్, ఇస్లాంపూర్, దాతర్‌పల్లి, వెంకటాయపల్లిలలో పాక్స్, ఐకేపీ ఆధ్వర్యంలో ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించగా, తూప్రాన్ ఆర్డీవో జయచంద్రారెడ్డి కేంద్రాలను పరిశీలించారు. అదేవిధంగా మాసాయిపేట మండల కేంద్రంలో గల కొనుగోలు కేంద్రాన్ని ఆర్డీవో జయ చంద్రారెడ్డి ఆకస్మికంగా సందర్శించారు. రైతుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు.

● వట్‌పల్లి, నవంబరు 6 (ఆంధ్రజ్యోతి): దళారులను నమ్మి రైతులు మోసపోకూడదని పీఏసీఎస్ చైర్మన్ వినోద్ గౌడ్,కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు రమేష్ జోషి అన్నారు. బుధవారం మండలంలోని ఖాదిరాబాద్‌లో పీఏసీఎస్ ఆధ్వర్యంలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల్లోని రైతుల ధాన్యం విక్రయించి మద్దతు ధరను రైతులు పొందాలని కోరారు

పీడీఎస్ బియ్యం పట్టివేత

మునిపల్లి, నవంబరు 6 (ఆంధ్రజ్యోతి): అక్రమంగా తరలిస్తున్న 199.3క్వింటాళ్ల రేషన్ బియ్యాన్ని పోలీసులు, సివిల్ సప్లై అధికారులు పట్టుకున్నారు. మునిపల్లి ఎస్ఐ రాజేష్ నాయక్, సివిల్‌సప్లై అధికారి స్వరూప తెలిపిన వివరాల ప్రకారం.. హైదరాబాద్ నుంచి గుజరాత్ రాష్ట్రానికి అక్రమంగా 199.3క్వింటాళ్ల రేషన్ బియ్యాన్ని లారీలో తరలిస్తుండగా సంగారెడ్డి జిల్లా మునిపల్లి మండలం కంకోల్ టోల్ ప్లాజా వద్ద తనిఖీ చేసి పట్టుకొని స్వాధీనం చేసుకున్నారు. లారీ ఓనర్, డ్రైవర్ మీద కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేపట్టినట్టు ఎస్ఐ రాజేష్ నాయక్ తెలిపారు.

తండాలో కూరగాయల పంటల ధ్వంసం

పోలీసులకు ఫిర్యాదు

శివ్వంపేట, నవంబరు 6 (ఆంధ్రజ్యోతి): వివాదాస్పద భూమిలో గుర్తు తెలియని వ్యక్తులు కూరగాయల పంటను ధ్వంసం చేసిన ఘటన బుధవారం తాళ్లపల్లి తండాలో చోటుచేసుకుంది. బాధిత రైతులు తెలిపిన వివరాల మేరకు మండల పరిధిలోని తాళ్లపల్లి తండాకు చెందిన ధనావత్ పద్మ గన్యా నాయక్‌లు సర్వే నెంబర్ 316/81,82 లోని ఒక ఎకరా పొలంలో సుమారు రూ.30 వేలు వెచ్చించి 15 రోజుల క్రితం వివిధ కూరగాయలు విత్తనాలు నాటి డ్రిప్ పద్ధతిలో సాగు చేస్తున్నాడు. కాగా మంగళవారం రాత్రి గుర్తుతెలియని దుండగులు పంటలను, డ్రిప్ పైపులను ధ్వంసం చేశారని బాధిత రైతులు పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసినట్టు తెలిపారు.

విచ్చలవిడిగా వెంచర్లు...

(5వ పేజీ తరువాయి)

ప్రధాన రహదారికి ఆనుకుని ఉన్న సర్వేనంబరు 67లోని అసైన్డ్ భూముల నుంచి సదరు వెంచర్‌కు తారు రోడ్డును వేసుకున్నారు. ఈ భూములకు సంబంధించిన రైతులతో దీర్ఘకాలిక ఒప్పంద పత్రం రాయించుకున్నట్లు సమాచారం. బర్దీపూర్ గ్రామ శివారులోని వెంచర్ యాజమాన్యం నిబంధనలకు విరుద్ధంగా ప్రహరీని నిర్మించింది. అధికారుల దృష్టికి తీసుకెళ్లగా వెంచర్ యాజమాన్యానికి నోటీసులను జారీ చేసి సరిపుచ్చారు. ఇంతవరకు గోడను తొలగించలేదు.

అధికారుల అలసత్వంతోనే..

\- నర్సింహులు, ఝరాసంగం

అధికారుల అలసత్వం కారణంగా మండలంలో విచ్చలవిడిగా వెంచర్లు వెలుస్తున్నాయి. రియల్ వ్యాపారులు అసైన్డ్ భూముల్లో నుంచి రోడ్లు వేసినా అధికారులు పట్టించుకోవడం లేదు. ఇలానే సామాన్యులు వారి అవసరాలకు రోడ్లు వేసుకుంటే ఊరుకుంటారా? గత ప్రభుత్వ హయాంలో రియల్ వ్యాపారులు ప్రభుత్వ భూములును సైతం కబ్జా చేశారు.

ఆటో బోల్తాపడి బ్యాంకు ఉద్యోగి మృతి



జహంగీర్(ఫైల్)

కంది, నవంబరు 6 (ఆంధ్రజ్యోతి) : రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి చెందిన సంఘటన కంది శివారులో మంగళవారం రాత్రి చోటు చేసుకుంది. సంగారెడ్డి రూరల్ ఎస్ఐ విశ్వజన్ తెలిపిన వివరాల ప్రకారం సంగారెడ్డి పట్టణానికి చెందిన జహంగీర్(40) పటాన్‌చెరులోని ఓ బ్యాంకులో విధులు నిర్వహిస్తున్నాడు. మంగళవారం రాత్రి విధులు ముగించుకుని సంగారెడ్డి ఆటోలో ఇంటికి వస్తున్నాడు. కంది శివారులోకి రాగానే ఆటో ఒక్కసారిగా అదుపుతప్పి పల్టీలు కొటి బోల్తాపడింది. కిందపడిన జహంగీర్ తలకు తీవ్రగాయలై అక్కడికక్కడే మృతి చెందాడు. ఈ మేరకు పోలీసులు కేసు దర్యాప్తు చేపట్టారు.

టిప్పర్ ఢీకొని రిటైర్డ్ వీఆర్వో..



దేవయ్య(ఫైల్)

తూప్రాన్, నవంబరు 6 (ఆంధ్రజ్యోతి): రోడ్డు ప్రమాదలో రిటైర్డు వీఆర్వో మృతిచెందాడు. ఎస్ఐ శివానందం కథనం ప్రకారం తూప్రాన్ పట్టణానికి చెందిన రిటైర్డు వీఆర్వో బంగారిగల్ల దేవయ్య (62) బుధవారం ఉదయం వాకింగ్‌కు వెళ్లాడు. పట్టణ శివారులోని హైవే బైపాస్‌లోని నాగులపల్లి చౌరస్తా వద్ద సర్వీస్ రోడ్డులో వామప్ చేస్తుండగా నాగులపల్లి వైపు వెళ్తున్న టిప్పర్ బలంగా ఢీకొట్టడంతో తీవ్ర గాయాలయ్యాయి. తూప్రాన్ ఆసుపత్రికి తరలించగా చికిత్స పొందుతూ మృతిచెందాడు. భార్య బూదమ్మ ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

ఆగి ఉన్న లారీని ఢీకొట్టి ఉద్యోగి..



శ్రీనివాస్(ఫైల్)

శివ్వంపేట, నవంబరు 6 (ఆంధ్రజ్యోతి) : ఆగి ఉన్న లారీని ఢీకొట్టి ఉద్యోగి మృతి చెందిన సంఘటన బుధవారం శభాష్ పల్లి గ్రామంలో చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం నర్సాపూర్ పట్టణంలోని శివాలయం కాలనీకి చెందిన సాదుల శ్రీనివాస్ (55) మిషన్ భగీరథలో శాఖ తూప్రాన్ వాటర్ సప్లై విభాగంలోకి హెల్పర్‌గా విధులు నిర్వహిస్తున్నాడు. విధి నిర్వహణలో భాగంగా టీవీఎస్ ఎక్సెల్‌పై బుధవారం తెల్లవారుజామున 5.30 గంటలకు నర్సాపూర్ నుంచి తూప్రాన్ బయలుదేరాడు. పొగమంచు కారణంగా శభాష్‌పల్లిలో జాతీయ రహదారిపై ఆగి ఉన్న లారీ కనిపించకపోవడంతో దాన్ని ఢీ కొట్టాడు. ఈ ఘటనలో శ్రీనివాస్ తలకు తీవ్ర గాయం కాగా 108 వాహనంలో నర్సాపూర్ ఆస్పత్రికి , అక్కడి నుంచి సూరారం ప్రైవేట్ ఆస్పత్రికి తరలించగా చికిత్స పొందుతూ మృతి చెందాడు. భార్య లక్ష్మి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని లారీని స్వాధీనం చేసుకున్నట్లు ఏఎస్ఐ శ్రీనివాస్ తెలిపారు.

రోడ్డు ప్రమాదంలో వ్యక్తి..



మృతి చెందిన అంజయ్య

సదాశివపేట, నవంబరు 6: (ఆంధ్రజ్యోతి): రోడ్డు ప్రమాదంలో ఓ వ్యక్తి మృతి చెందగా, మరో వ్యక్తికి తీవ్ర గాయాలయ్యాయి. ఈ ఘటన బుధవారం గొల్లగూడెం గ్రామ శివారులో 65వ జాతీయ రహదారిపై చోటుచేసుకుంది. సీఐ మహేష్‌కుమార్ గౌడ్ వివరాల ప్రకారం.. మండలంలోని గొల్లగూడెంకు చెందిన కొల్కూరి అంజయ్య(40) గ్రామ సమీపంలోని ఓ ప్రైవేటు వెంచర్‌లో సూపర్‌వైజర్‌గా పనిచేస్తున్నాడు. బుధవారం రాత్రి 9గంటల సమయంలో అంజయ్య వెంచర్‌లో విధులు ముగించుకుని తన తోటి ఉద్యోగి ఏపీలోని పల్నాడు జిల్లా నరసరావుపేట మండలం ఉప్పలపాడు గ్రామానికి చెందిన శివ(42)తో కలిసి ద్విచక్ర వాహనంపై గొల్లగూడెం గ్రామానికి బయలుదేరాడు. ఈ క్రమంలో హైదరాబాద్ నుంచి జహీరాబాద్ వైపు వెళ్తున్న ఓ కారు డ్రైవర్ వెనక వైపు నుంచి అతివేగంగా అంజయ్య ద్విచక్రవాహనాన్ని ఢీకొట్టాడు. ఈ ప్రమాదంలో అంజయ్య అక్కడికక్కడే మృతి చెందాడు. బైక్‌పై వెనకాల కూర్చున్న శివ(42) తీవ్ర గాయాలపాలయ్యాడు. ఈ సమాచారమందుకున్న సీఐ మహేష్‌కుమార్‌గౌడ్ సిబ్బందితో సంఘటనా స్థలానికి చేరుకుని క్షతగాత్రుడిని 108 అంబులెన్స్‌లో సంగారెడ్డి ప్రభుత్వాసుపత్రికి తరలించారు. మృతుడు అంజయ్యకు భార్య లక్ష్మి, ఇద్దరు కూతుళ్లు ఉన్నారు.ఈ మేరకు కేసు దర్యాప్తు జరుపుతున్నట్టు సీఐ చెప్పారు.

ఉరేసుకొని యువకుడు బలవన్మరణం

చిన్న శంకరంపేట, నవంబరు 6 (ఆంధ్రజ్యోతి): అదృశ్యమైన యువకుడు చెట్టుకు ఉరేసుకొని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. ఈ సంఘటన మండలంలోని కొరివిపల్లిలో బుధవారం చోటు చేసుకుంది. పోలీసుల వివరాల ప్రకారం.. గ్రామానికి చెందిన ముత్తిగళ్ల కిష్టయ్య, బాలమ్మ దంపతుల రెండో కుమారుడు లాలు(25) వ్యవసాయ పనులతో పాటు కూలీ పనులు చేస్తుంటాడు. సోమవారం అతడు ఇంటి నుంచి వెళ్లి తిరిగిరాలేదు. రాత్రి అయినా ఇంటికి రాకపోవడంతో కుటుంబీకులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. కొన్ని రోజులుగా లాలు తీవ్ర మనస్తాపం చెందుతున్నట్లు కుటుంబీకులు తెలిపారు. తన పొలం వద్ద చెట్టుకు ఉరేసుకొని మృతి చెందడంతో చుట్టుపక్కల రైతులు గమనించి కుటుంబీకులకు సమాచారం అందించారు. కుటుంబీకుల ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ నారాయణ గౌడ్ తెలిపారు. ఆత్మహత్యకు ఎవరూ కారణం కాదని లెటర్ రాసినట్లు తెలిపారు.

చేగుంటలో కార్మికుడిపై కత్తితో దాడి

చేగుంట, నవంబరు 6 (ఆంధ్రజ్యోతి): మండలకేంద్రంలోని ఓ ప్రైవేట్ పరిశ్రమలో పనిచేస్తున్న కార్మికుడిపై బుధవారం రాత్రి గుర్తుతెలియని దుండగుడు కత్తితో దాడి చేసి తీవ్రంగా గాయపరిచాడు. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. బిహార్‌లోని దర్భంగా జిల్లా సింతమడి గ్రామానికి చెందిన అఫ్జల్ అనే కార్మికుడు పదేళ్ల క్రితం ఉపాధి నిమిత్తం చేగుంటకు వచ్చి స్థానికంగా ఓ పరిశ్రమలో పనిచేస్తున్నాడు. ఎప్పటిలాగే రాత్రి టిఫిన్ బాక్స్ తీసుకొని తన గది నుంచి పరిశ్రమకు బయలుదేరాడు ఇంటి నుంచి కొద్ది దూరంలో గుర్తుతెలియని దుండగుడు కత్తితో అఫ్జల్‌పై దాడి చేయడంతో మెడపై తీవ్రగాయాలయ్యాయి. దుండగున్ని పట్టుకునేందుకు యత్నించినప్పటికీ పరారయ్యాడు. చేగుంట ఎస్ఐ చైతన్యకుమార్‌రెడ్డి అఫ్జల్‌ను చికిత్స కోసం హైదరాబాద్‌కు తరలించి కేసు దర్యాప్తు చేపట్టారు.

నిబంధనల ప్రకారం వివరాలను నమోదు చేసుకోవాలి

ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సమగ్ర సర్వే కార్యక్రమాన్ని మెదక్, సంగారెడ్డి జిల్లాల్లోని ఆయా మండలాల్లో బుధవారం లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయా జిల్లాల ఉన్నతాధికారులు క్షేత్రస్థాయిలో పర్యటిస్తూ సిబ్బందికి సలహాలు, సూచనలు అందజేయగా, ప్రజాప్రతినిధులు తోడ్పాటునందించారు. మొదటగా ఇళ్లకు స్టిక్కర్లు అతికించి ఆ తర్వాత ప్రతీ ఇంట్లో కుటుంబీకుల ద్వారా ప్రభుత్వం నిర్దేశించిన ఫారం ప్రకారం వివరాలు సేకరించి నమోదు చేయాలని సర్వే సిబ్బందికి అధికారులు సూచించారు.

\- న్యూస్‌నెట్‌వర్క్, నవంబరు 6(ఆంధ్రజ్యోతి)



మెదక్ పట్టణంలోని 19వ వార్డులో కుల గణన సర్వేను పరిశీలిస్తున్న చీఫ్ ప్లానింగ్ ఆఫీసర్ బద్రీనాథ్



ఝరాసంగంలో కుటుంబ సర్వే పత్రాలను ఉపాధ్యాయులకు అందజేస్తున్న ఎమ్మెల్యే మాణిక్‌రావు



నారాయణఖేడ్‌లో సమగ్ర కుటుంబ సర్వేను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే సంజీవరెడ్డి

మెదక్ జిల్లాలో..

మెదక్ పట్టణంలో బుధవారం ప్రారంభమైన సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేను స్థానిక 6, 19వ వార్డులలో మెదక్ జిల్లా చీఫ్ ప్లానింగ్ ఆఫీసర్ బద్రినాథ్ ఆర్డీవో రమాదేవి, తహసీల్దార్ లక్ష్మణ్‌బాబులతో కలిసి క్షేత్రస్థాయిలో పరిశీలించారు. చిలప్‌చెడ్ మండల కేంద్రంలో సర్వేలో భాగంగా ఇళ్లకు స్టిక్కర్లు వేసే కార్యక్రమాన్ని బుధవారం అదనపు కలెక్టర్ నగేష్ పర్యవేక్షించారు. నర్సాపూర్‌లోని 3వ వార్డులో ఆర్డీవో మహిపాల్ రెడ్డి, తహసీల్దార్ శ్రీనివాస్ సందర్శించి సర్వే తీరును పరిశీలించారు. రెడ్డిపల్లిలో నిర్వహించిన కార్యక్రమంలో డీసీసీ అధ్యక్షుడు ఆంజనేయులుగౌడ్ పాల్గొన్నారు. తూప్రాన్ పట్టణ మున్సిపల్ పరిధిలో తూప్రాన్ ఆర్డీఓ జయచంద్రారెడ్డి పరిశీలించారు. కార్యక్రమంలో తహసీల్దారు విజయలక్ష్మి, మున్సిపల్ కమిషనర్ పాతూరి గణేశ్‌రెడ్డి పాల్గొన్నారు. మనోహరాబాద్ మండలంలోని పర్కిబండ గ్రామంలో తహసీల్దార్ చంద్ర శేఖర్‌రెడ్డి సర్వే తీరును పరిశీలించారు. చేగుంట మండలం వడియారంలో ఇండ్లకు వేసిన స్టిక్కర్లలను జడ్పీ సీఈవో ఎల్లయ్య పరిశీలించారు. అనంతరం ఎన్యూమరేటర్స్ వివరాలను అడిగి తెలుసుకున్నారు. రేగోడులో జరిగిన సర్వేలో తహసీల్దార్ నరేష్, ఎంఆర్ఐ ఫిరోజ్‌లు సర్వే కార్యక్రమాన్ని నిర్వహించారు. పెద్దశంకరంపేట మండల తహసీల్దార్ గ్రేస్‌బాయ్, ఎంపీడీవో రఫీక్ ఉన్నిసా, ఇతర అధికారులు పాల్గొని ఇంటింటికి సర్వే స్టిక్కర్లను అంటించే కార్యక్రమాన్ని పరిశీలించి సిబ్బందికి తగిన సూచనలు చేశారు. మాసాయిపేట మండలంలోని హకీంపేట, మాసాయిపేట గ్రామాల్లో మండల ప్రత్యేక అధికారిని జ్ఞానజ్యోతి ఆధ్వర్యంలో అధికారులు పలు ఇళ్లను సందర్శించి గ్రామస్థులకు సర్వేపై అవగాహన కల్పించారు. చిన్నశంకరంపేట మండలంలోని చందంపేటలో ఆర్డీవో రమాదేవి, డీఏల్పీవో పాల్గొని సర్వే తీరును పరిశీలించారు.

సంగారెడ్డి జిల్లాలో..

ఝరాసంగంలోని పంచాయతీ కార్యాలయ ఆవరణలో సమగ్ర కుటుంబ సర్వేను జహీరాబాద్ ఎమ్మెల్యే మాణిక్ రావు ప్రారంభించారు. ఉపాధ్యాయులకు, ఎన్యూమరేటర్లకు కుటుంబ సర్వే పత్రాలను అందజేశారు. కార్యక్రమంలో డీసీఎంఎస్ చైర్మన్ శివకుమార్, మండల ప్రత్యేక అధికారిని విజయలక్ష్మి, తహసీల్దార్ తిరుమలరావు, ఎంపీడీవో సుధాకర్, తదితరులు పాల్గొన్నారు. జహీరాబాద్ మండలంలోని కొత్తూర్(బి) గ్రామంలో నిర్వహించిన సర్వే కార్యక్రమంలో సెట్విన్ కార్పొరేషన్ చైర్మన్ గిరిధర్‌రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సర్వే కోసం వచ్చే అధికారులకు ప్రజలు సహకరించాలని కోరారు. నారాయణఖేడ్‌లో కుటుంబ సర్వే కార్యక్రమాన్ని ఎమ్మెల్యే పట్లోళ్ల సంజీవరెడ్డి లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఓ ఇంటికి స్టిక్కర్‌ను అతికించారు. వివరాల కోసం ఇంటింటికీ వచ్చే ఎన్యూమరేటర్లకు ప్రజలు సహకరించాలని కోరారు. ఎమ్మెల్యే వెంట మున్సిపల్ చైర్మన్‌ఆనంద్ స్వరూప్‌షెట్కార్, వైస్ చైర్మన్ దారం శంకర్, మున్సిపల్ కమిషనర్ జగ్జీవన్ అధికారులు, ఎన్యుమరేటర్లు ఉన్నారు. అదేవిధంగా మనూరు, కంగ్టి, కంది, మునిపల్లి మండలాల్లోని ఆయా గ్రామాల్లో సర్వే సిబ్బంది ఇంటింటికీ తిరుగుతూ స్టిక్కర్లను అతికిస్తూ, వివరాలు సేకరించగా, ఉన్నతాధికారులు సర్వేతీరును పర్యవేక్షించారు.